Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి:4 సంచిక:181
పేజీలు -8 వెల-రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 27, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కరీంనగర్‌ను ఏపాటి అభివృద్ధి చేశారో చెప్పండి



3లో..

# ఆదాయ మార్గాలపై సిఎం రేవంత్ కసరత్తు

- పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలి
- అధికారునలు ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలపై కసరత్తులు చేస్తున్నారు. ముఖ్య శాఖలపై సమగ్రంగా రివ్యూ చేస్తూ చేయాల్సిన మార్పులు, చేర్పులపై దృష్టి సారిస్తున్నారు. అంతేకాదు.. అవసరమైన చర్యలు తీసుకో వాల్సిందిగా ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తున్నారు. తాజాగా 2023-24 సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా చెల్లించలేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కలు తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి


## దేశం యావత్తూ మోడీని కోరుకుంటోంది

- మరోమారు ప్రధానిగా మోడీ
- మీడియాతో ఈటెల రాజేందర్



సిద్దిపేట,ఫిబ్రవరి26 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో పోటీ చేసి 10 సీట్లకు పైగా గెలవాలన్న లక్ష్యంతో పనిచేస్తోందని, అందుకే బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించామని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ మిగతా 3లో..

## 28 నుంచి ఇంటర్ పరీక్షలు



- ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు
- పూర్తి ఏర్పాట్లు చేశామన్న బోర్డు కార్యదర్శి శృతి ఓజా

హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఇంటర్ పరీక్షల సందడి మొదలు కానుంది. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 9, 80, 978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 4,78, 718 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ 5,02, 260 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. పూర్తి స్థాయిలో స్టూడెంట్ ఫ్రెండ్లీగా ఏర్పాట్లు మిగతా 3లో..



## రైతుబంధు పేరుతో మోసం

- 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి
- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దిరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి

వివరాలు 2లో..

## రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

- పలువురు ప్రముఖులపై కేసు నమోదు



హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పదిమంది వీఐపీలపై కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఇద్దరు అమ్మాయిలతో పాటు మొత్తం 9 మందిపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది.వ్యాపారవేత్తలు గజ్జల వివేకానంద్, అబ్బాస్, కేదార్, సందీప్‌లు.. సెలబ్రిటీ శ్వేతతో పాటు లిశి, నీల్‌పైనా కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. అలాగే.. డ్రగ్స్ సేవించిన నిర్భయతో పాటు రఘు చరణ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్బాస్ దగ్గర వివేకానంద డ్రగ్స్ కొనుగోలు చేసి.. తన స్నేహితులతో పార్టీ చేసుకున్నట్లు తేలింది. వీళ్లంతా కొకైన్ పేపర్‌లో చుట్టి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొని ఉంది. అంతేకాదు.. ఈ డ్రగ్స్ పార్టీలో మరికొంత మంది ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. 'రాడిసన్ బ్ల్యూ హోటల్ పై స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులతో దాడి చేశాం. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడం తో సెర్చ్ చేశాం. అప్పటికే హోటల్ నుండి నిందితులు పరారయ్యారు . అప్పటికే అందించిన సమాచారంతో.. వివేకానంద ఇంటికి వెళ్ళాం. వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడు. ఇంటికి వెళ్లిన సమయం లో పోలీసులకు విచారణకు సహకరించకుండా మిగతా 3లో..

## ఖమ్మం నుంచే పోటీ చేస్తా

- గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు
- కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన

వివరాలు 3లో..



## మరో ముగ్గురు ఐపిఎస్‌ల బదిలీ


### హైదరాబాద్‌లో ఏడుగురు ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం

హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాష్ట్రంలో ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి.తాజాగా మరో ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 ఐజీగా రంగ నాథ్,టీఎస్ న్యాబ్ ఎస్పీగా శరత్ చంద్ర పవార్, ఆర్గనైజేషన్స్ ఐజీగా విశ్వప్రసాద్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే హైద రాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఏడుగురు ఇన్స్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గోపాలపురం ఎస్‌హెచ్‌ఓ తవిటి నర్సింగ్‌రావును చార్మినార్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. మల్టీ జోన్ 2లో ఉన్న పి.శ్రీకాంత్ రెడ్డిని గోపాల పురం ఎస్ హెచ్‌ఓగా నియమిం చారు. డొంగరి శ్రీనివాస్ రావును ఎస్‌బికి అటాచ్డ్ చేశారు. మారేడుపల్లి ఎస్ హెచ్‌ఓగా వెంకటేష్‌ను, చాదర్‌ఘాట్ ఇన్స్‌స్పెక్టర్‌గా సంద్యాల సైదులు, గోపాలపురం ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా వెంకటరాములు, చాదర్‌ఘాట్ ఇన్స్‌స్పెక్టర్ ప్రకాష్ రెడ్డిని జోన్‌కు సరెండర్ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే రిలీవ్ అయి వారికి కేటాయించిన స్థానాల్లో చేరాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- క్రమబద్దీకరణకు అనుమతించిన సిఎం రేవంత్
- మార్చి 31లోగా దరఖాస్తుల క్లీయర్
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో

వివరాలు 2లో..



## ప్రజానాడి



## మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

- అందుకే అవినీతి కేసులు చెల్లుచీటి
- ఇండియా కూటమి నేతలు టార్గెట్‌గా కేసులు
- కాంగ్రెస్ అధికార ప్రతినిధిఅద్దంకి దయాకర్



హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధిఅద్దంకి దయాకర్ అన్నారు. అందుకే కూటమి నేతలపై కేసులు పెడుతున్నారని అన్నారు. కెసిఆర్‌పై పదేళ్లలో ఒక్క కేసు పెట్టలేద న్నారు. కవిత కేసు కూడా కేవలం ఐ వాష్ లాంటిదన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి సరైనోడని చెప్పారు. మిగతా 3లో..

## పదేళ్లలో వందేళ్ల విధ్వంసం




వివరాలు 3లో..

- అభివృద్ధి పేరుతో అప్పల ఊబిలోకి రాష్ట్రం
- కుంగిపోయిన మేడిగడ్డను ఎలా బాగుచేయాలో చెప్పరు
- బిజెపి, బిఆర్ఎస్ నేతలది కాంగ్రెస్‌ను తిట్టడమే ఎజెండా
- రాష్ట్ర అభివృద్ధిలో ఈ రెండు పార్టీలది ఒకటే బాట
- మోడీనే మరోమారు ఎందుకు ఎన్నుకోవాలో చెప్పాలి
- సింగరేణి కార్మికులకు కోటిబీమా పథకం ప్రారంభించిన సిఎం రేవంత్

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి

### టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ హర్షం



హనుమకొండ,ఫిబ్రవరి26 : తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది.ఐజేయు జాతీయ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, కోశాధికారి బి. పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,గుంటి విద్యాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, పివి మదన్ మోహన్, జిల్లా కార్యవర్గం,ఆఫీస్ బేరర్ లు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీవో 317 పై రెండు నెలల్లో కిమిటీ నివేదిక సమర్పించాలి

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి..ఎస్టీయూటీయస్ డిమాండ్

హనుమకొండ,ఫిబ్రవరి26 : ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీవో పై నియమించిన ముగ్గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీ నివేదికను రెండు నెలల్లో ప్రభుత్వానికి నివేదించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం. పర్వత్ రెడ్డి, జి. సదానందం గౌడ్ లు అన్నారు. హనుమకొండ ఎస్టీయూ భవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం సబ్ కమిటీ నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలని కోరారు. న్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పార్లమెంట్ ఎన్నికలకు ముందే అఖా విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, మధ్యంతరంగా నిలిచిపోయిన ఉపాధ్యాయబదిలీలు,పదోన్నతుల పక్రియ ను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లోక్ సభ ఎన్నికల కోడ్ రాక ముందే మూడు పెండింగ్ డిఏలు మజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లు, పాఠశాల పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఎస్టీయూ చేసిన ప్రాతినిథ్యం మేరకు ఎస్సీఆర్టీ లో అక్రమ డిప్యూటేషన్లు రద్దయ్యాయని, మున్ముందు పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ ఖాళీ పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ట్రెజరీలలో పెండింగు లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రీమియంతో కూడిన హెల్త్ కార్డులు జారీ చేసి, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.యిడెడ్ పాఠశా లలను ప్రభుత్వంలో విలీనం చేసి నియామకాలు చేపట్టాలని కోరారు.మావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య సంఘ మాస పత్రిక సంపాదకులు ప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి. రవి, జుట్టు గజేందర్,ఎం. రంగా రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు ఏవి. సుధాకర్, మీర్ మహ్మద్ అలీ, రాష్ట్ర కార్యదర్శి ఆర్ సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ టీఎఫ్ జాతీయ మహిళా ఉపాధ్యక్షులు వీరమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ఆర్టీసీకి ఆదాయం తెచ్చిన మేడారం

### వరంగల్ రీజియన్‌లో భారీగా రాబడి



వరంగల్,ఫిబ్రవరి 26 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు వసూళ్లు తెచ్చిపెట్టింది. ఈ సారి ఊహిం చని విధంగా గణనీయంగా ఆదాయం పెరిగింది. రెండేళ్లకోసారి జరుగుతున్న మేడారం జాతరకు భక్తులను ఆర్టీసీ సంస్థ క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నది. జాతర భక్తులను తరలించడంలో ప్రజల మెప్పు పొందుతూ ఆదాయాన్ని పెంచుకున్నది. ఈ ఫిబ్రవరిలో జరిగిన మేడారం జాతరకు రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ మెరుగైన సేవలు అందించింది. వారం రోజులపాటు రాత్రింబవళ్లు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సంస్థ భక్తులను చేరవేసింది. వరంగల్ ,ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి రీజియన్ల నుంచి వేల బస్సులు మేడారం జాతరక రాకపోకలు కొనసాగించాయి. ప్రతి జాతరలో వరంగల్ రీజియన్ నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఈసారి కూడా ఉమ్మడి వరంగల్ రీజియన్ పరిధిలోని వరంగల్-1, వరంగల్-2, హన్మకొండ, భూపాలపల్లి, తొర్రూర్, మహబుబాబాద్, జనగాం, నర్సంపేట, పరకాల డిపోల నుంచి హన్మకొండ, కాజీపేట, వరంగల్ కూరగాయాల మార్కెట్, జనగాం, స్టేషన్ ఘన్‌పూర్, కొత్తగూడ, పరకాల, చిట్యాల, మహబుబాబాద్, భూపాలపల్లి, ములుగు ఘన్‌పూర్, కాటారం, సిరోంచ, కాళేశ్వరం, తొర్రూర్, వర్ధన్నపేట, నార్లాపూర్, పస్రా పాయింట్ల నుంచి వరంగల్ రీజియన్ నుంచి రాత్రి పగలు భక్తులను గమ్యస్థానాలకు చేరవేశాయి. గత జాతరకంటే ఈసారి బస్సులలో ప్రయాణించిన భక్తుల సంఖ్య పెరిగిందని అంటున్నారు. మొత్తానికి మేడారం జాతర పేరుతో ఆర్టీసీ వరంగల్ రీజియన్‌కు ఆదాయం గణనీయంగా పెరిగింది. జాతర జాతరకు ఆదాయం పెంచుకోవడంలో వరంగల్ రీజియన్ అధికారులు , సిబ్బంది శక్తివంచన లేకుండా పనిచేయడం వల్ల ఆదాయం పెరుగుతుందని చెప్పవచ్చు. మొత్తానికి జాతరతో ఆర్టీసీ సంస్థకు భారీగా ఆదాయం రావడం వల్ల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కరీంనగర్‌ను ఏపాటి అభివృద్ధి చేశారో చెప్పండి

### బండి సంజయ్‌కు మంత్రి పొన్నం సవాల్



సిద్దిపేట,ఫిబ్రవరి26 : కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారో బండి సంజయ్ చెప్పాలని మంత్రి పొన్నం అన్నారు. మతపరమైన అంశాలతో ఓట్లు అడగడం కాదని.. ప్రజాస్వామ్యంగా ఓట్లు అడగాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ప్రజాహితం పేరిట యాత్రలు చేస్తోందని విమర్శించారు. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..48 గంటల వ్యవధిలో ఇచ్చిన హామీలలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రూ. 10 లక్షల ఆరోగ్య భీమా ప్రకటించిన ఘనత తమదేనన్నారు. మంగళవారం 27వ తేదీన చేవెళ్లలో రూ. 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్.. ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారన్నారు. మేము గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తున్నామని, కేంద్రం నుంచి 500 రూపాయల రిఫండ్ ఎప్పుడు ఇస్తారో బండి సంజయ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# రైతుబంధు పేరుతో మోసం

- 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి
- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి26 : గొర్రెల పంపిణీ స్కామ్ మరువక ముందే రాష్ట్రంలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు కాజేసిన కొందుర్గ్ మండల వ్యవసాయ అధికారి గోరేటి శ్రీశైలంను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కొందుర్గు మండలంలోని వెంకిర్యాల,తంగళ్ళపల్లి, అగిర్యాల,చిన్న ఎల్కిచేర్ల గ్రామాలకు ఇంచార్జిగా ఉన్న శ్రీశైలం.. బతికున్న20 మంది రైతులను చంపేసి వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి బీమా తీసుకున్నారని తెలిపారు. రెండు వేల మంది అమాయక రైతుల డేటా ను సేకరించినట్లు గుర్తించామని అవినాష్ మొహంతి తెలిపారు. గత తెలంగాణ ప్రభుత్వం మరణించిన రైతులకు బీమా కింద రూ.5 లక్షలు, రైతుబంధు కింద పెట్టుబడి కోసం ఎకరాకు ఏటా రూ.10 వేల చొప్పున సాయం అందిస్తోంది. అయితే దీన్నే అవకాశంగా మలుచుకున్న కొందర్గు మండల వ్యవసాయ శాఖలోని అధికారులు తమ పరిధిలోని 20 మంది రైతుల వివరాలను సేకరించి వారు మరణించినట్లుగా తప్పుడు నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకుని దాదాపుగా కోటీ రూపాయిలు స్వహా చేశారు.రైతు బీమా కింద ఇచ్చే పరిహారాన్ని ఎల్ఐసీ చెల్లిస్తుంది. ఆ క్లెయిమ్‌ల చెల్లింపులకు సంబంధించి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తుంది. ఆ క్రమంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో రూ.కోటికి పైగా బీమా పరిహారం పక్కదారి పట్టినట్లు గుర్తించింది. ఆ విషయంపై ముంబయిలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారంతో అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలోనే రైతుబంధు నిధులు రూ.కోటి పక్కదారి పట్టినట్లు వెలుగులోకి వచ్చింది. మొత్తం రూ.2 కోట్లు కొట్టేసిన ఈ వ్యవహారంలో అధికారి గోరేటి శ్రీశైలంతో పాటు ఓదెలా వీరస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోరాష్ట్రంలో సంచలనం సృష్టించిన రైతు బంధు, రైతు బీమా కుంభకోణం కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీశైలం సహా క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరాస్వామిని అదుపులోకి తీసుకున్నారు. 20 మంది రైతులు మరణించినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి బీమా డబ్బులు



స్వాహ్ చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ కుంభకోణంపై ఆర్థిక నేరాల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. 20 మంది రైతులకు సంబంధించి నకిలీ పత్రాలతో రైతు బీమా, 130 మంది పేరిట రైతుబంధు నిధుల మళ్లింపు జరిగింది. నిందితుడు తన మిత్రుడితో 7 బ్యాంకు ఖాతాలు తెరిపించాడని సీపీ వివరించారు.

## వెస్ట్రన్ ఆస్ట్రేలియా బృందంతో దామోదర చర్చలు

### అక్కడి పారామెడికల్ ఉద్యోగావాకాశాలపై ఆరా



హైదరాబాద్,ఫిబ్రవరి26 : హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సందర్సన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్‌కు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం హైదరాబాద్‌లో మంత్రితో సమావేశమయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియాలో మెడికల్, పారామెడికల్ హెల్త్ కేర్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్స్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నర్సింగ్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ఇక్కడ మెడికల్, పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అంబర్ జెడ్ సందర్సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కర్ణన్, సీఈవో డా. విష్ణువర్ధన్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ హైమావతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి, డాక్టర్ వాణి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్), డాక్టర్ శివరామ ప్రసాద్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) నిమ్స్ డైరెక్టర్ బీరప్పలు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం



- క్రమబద్ధీకరణకు అనుమతించిన సిఎం రేవంత్
- మార్చి 31లోగా దరఖాస్తుల క్లీయర్
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో

హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్ల క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో లేవుట్ల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. వాటిని పరిశీలించిన ప్రభుత్వం..31 వరకు వీలు కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర అవుట్స్ క్రమబద్ధీకరించాలనిప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది దరఖాస్తుదా రుల కు లాభం చేకూరనున్నది. 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. లేఔట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. దాంతో 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. దేవాయల, వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదే శాలు ఉన్న భూములు తప్పా, ఇతర భూముల రెగ్యులరైజేషన్‌కు అడ్డంకులు తొలగినట్లయింది. లేఔట్ల భూ ములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరిం ది. అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించు కునేందుకు సర్కార్ మరో సారి అవకాశం కల్పిం చింది. అనధికార లే ఔట్లలో ప్లాట్లు కొను గోలు చేసిన వారు ఇళ్ల నిర్మాణానికి అనుమతులురాక, అటు అమ్ముకునేందుకు వీలు లేకుండా ఉండేది. ఈ క్రమంలో ఆ లేఔట్లలో ఉన్న ఎలాట్లను క్రమబద్ధీకరించడానికి గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం తీసుకొచ్చింది. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ధరఖాస్తులు వచ్చాయి. ఈ విషయంపై కొందరు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలం నుంచి ఈ పక్రియకు బ్రేక్ పడింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం లే ఔట్ల కోసం ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 31లోగా క్రమబ ద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చెరువు శిఖం భూములలో ఉన్న లే అవుట్లకు అనుమతి ఇవ్వకూడదని, వాటిని స్కీంలో నుంచి తొలగించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సైతం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అనుమ తించలేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి లే ఔట్‌లను వేయడంతో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం అనుమతి లేని లే ఔట్లను మాత్రమే ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## గుంటెపోటుతో తల్లి మృతి

### అంత్యక్రియలు ముగిసాక కుమారుడు హఠాన్మరణం

మెదక్,ఫిబ్రవరి26 : జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. తల్లి గుండెపోటుతో చనిపోయింది. తల్లి మరణాన్ని తట్టుకోలేని కుమారుడికి.. ఆమె అంత్యక్రియలు ముగిసిన కాసేపటికే గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కౌడిపల్లి కి చెందిన దొంత లలిత(70) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. అదే రోజు సాయంత్రం లలిత అంత్యక్రియలు నిర్వహించారు. లలిత మృతితో ఆమె కుమారుడు నరేందర్(45) తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. నరేందర్‌కు కూడా సోమవారం తెల్లవారుజామున గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయాడు. తల్లీకుమారుడు 24 గంటల వ్యవధిలోనే చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరేందర్ భార్యా, పిల్లల రోదన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.

## బొగ్గు కుంభకోణం కేసు

### సుప్రీంలో రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల సవాల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : బొగ్గు కుంభకోణం కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను పొట్లూరి వరప్రసాద్ సుప్రీం కోర్టులో సవాలు చేశారు. బొగ్గు కుంభకోణం మనీలాండరింగ్ కేసులో పొట్లూరి వరప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇస్తూ... ఈ ఏడాది జనవరి 30న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఆ ఉత్తర్వులను ఆయన నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే పొట్లూరి పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేయకుండా... నేరుగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. 2017లో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకే బొగ్గు కుంభకోణంపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారని పొట్లూరి తరపు న్యాయ వాదులు పేర్కొన్నారు. 2017లో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తూ.. ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు ఎలా వర్తిస్తాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో తదుపరి వాదనలకు ముం దు హైకోర్టుకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టుకు వచ్చే వ్యవహారంపై తాము ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో ఈడి అభిప్రాయం తీసుకున్న తరువాతే నిర్ణయం తీసుకుంటామంది. 2017లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రత్యేక కోర్టు ఆదేశాలను నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చో లేదో కౌంటర్ దాఖలు చేయాలని ఈడిని న్యాయస్థానం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ రెండు వారాల తర్వాత చేపడతామని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం పేర్కొంది.

## అగ్నిపథ్ పథకంతో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ముర్ముకు ఖర్గే లేఖ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం లేఖ రాశారు. సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామకాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారి తీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. కాగా.. అగ్నిపథ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి పదిహేడున్నర సంవత్సరాల నుంచి 21 ఏళ్ల వరకు ఉంటుంది. అభ్యర్థులను నాలుగేళ్లు సైనిక దళాల్లో సేవలు అందించేందుకు వీలుగా నియమించుకొంటారు.

## నేటి ప్రియాంక పర్యటన రద్దు

### రెండు పతకాలు సిఎం చేతులమాదుగా ప్రారంభం



హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణలో ప్రియాంక గాంధీ పర్యటన రద్దయింది. రాష్ట్రానికి మంగళవారం కాంగ్రె స్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ రావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం చేవెళ్లలో బహిరంగ సభ నిర్వహిoచేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. మొదట ప్రియాంక గాంధీ చేతుల మీదుగా.... చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే ఆమె టూర్ అకస్మాత్తుగా అనివార్య కారణాలతో రద్దయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో ఇచ్చిన రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రెండు గ్యారంటీలను అమలుచేయనున్నారు.

## పివి ఎక్స్‌ప్రెస్‌వేపై కారు బోల్తా

హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆరంఘర్ చౌరస్తా 296 పిల్లర్ దగ్గర అదుపు తప్పి కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది. మెహదీపట్నం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎక్స్ ప్రెస్ వే మీద ట్రాఫిక్ జాం తలెత్తకుండా రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న కారును క్రేన్ సహాయంతో తొలగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్

### దంపతుల దుర్మరణం

వికారాబాద్,ఫిబ్రవరి26 : బట్టలు ఆరేస్తుండగా విద్యుత్‌షాక్‌తో దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలోని బురాన్‌పూర్ గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బురాన్‌పూర్‌కు చెందిన దంపతులు బోయిన లక్ష్మణ్(48), లక్ష్మి(42) వారి ఇంటి ముందున్న రేకుల షెడ్డు వద్ద బట్టలు ఆరేసేందుకు తీగలు ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం ఉదయం బట్టలు ఆరేసే క్రమంలో వారు కట్టిన తీగకు విద్యుత్ ప్రసరించింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ కాలనీకి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఆ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుల నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇంటికి చేరిన రుత్విక్ రాజ్ మృతదేహం

### కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

హైదరాబాద్,ఫిబ్రవరి26 : సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన రుత్విక్ రాజన్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్‌తో అమెరికాలో మృతి చెందిన ఘటన అతడి కుటుంబంలో విషాదం నింపింది. రిటైర్డ్ ఆర్‌డిఓ తులసీరాజన్ పెద్ద కుమారుడు బండ రుత్విక్ రాజన్ (30) రెండేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లాడు. అక్కడ యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో చేరి ఇటీవలే ఎంఎస్ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం వెతుకుతున్న రుత్విక్ రాజ్ తన స్నేహితులతో కలిసి ఉంటున్నాడు.గత వారం రుత్విక్ తన స్నేహితులతో కలిసి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా కిందపడిపోయాడు. వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రుత్విక్‌రాజ్‌కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు తేలింది. ఆదివారం రాత్రి రుత్విక్ మృతదేహంశంషాబాద్‌విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌కు తరలించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, రుత్విక్ స్నేహితులు శోకసంద్రంలో మునిగారు. అందరితో స్నేహంగా మెలిగేవాడని, మంచి ఉద్యోగం చేసి కుటుం బానికి పెద్దదిక్కు అవుతాడని భావించామని కుటుంబ సభ్యులు వాపోయారు. అందరితో కాసేపు ఫోన్ లో మాట్లాడినరుత్విక్? కొద్దిసేపటికే చనిపోయాడని వార్త రావడం కలిచివేసిందని కంటతడిపెట్టారు.

## ఆదాయ మార్గాలపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం, వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్, టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి ఉండటంపై సీఎం రివ్యూ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు.

## దేశం యావత్తూ మోడీని కోరుకుంటోంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు దొరకని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తన తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు పార్టీలకు అతీతంగా మోదీకే ఓటు వేస్తామని అంటున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే మోదీ కే ఓటు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. 370 ఆర్టికల్, 500 సంవత్సరాలకు పైబడి కొట్లాడిన అయోధ్య కానీ, ట్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నది మోదీ అని చెప్పుకొచ్చారు. ప్రపంచ చిత్ర పటంలో ఎదుగుతున్న దేశంగా ఉన్న భారత దేశాన్ని మోదీ ఎంతో గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు మందులు అందించిన ఘనత మోదీ దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం తప్ప యే ఒక్క హామీ ని నెరవేర్చలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భారాస అధినేత కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. లోకసభ ఎన్నికల్లో మాత్రం భాజపాకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం నిలబెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. మహిళలు, యువత అంతా కలిసి మోదీని మరోసారి గెలిపించుకోవాలనుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా కుంభకోణాలే. మోదీ నాయకత్వంలో ఎలాంటి మచ్చ లేకుండా భాజపా ప్రభుత్వం కొనసాగుతోందని ఈటల అన్నారు.

## 28 నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

జరిగాయాన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. కష్టపడి చదివారు... విద్యార్థులు మానసిక ఒత్తిడి తీసుకోకుండా ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలతో పరీక్షల నిర్వహణపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద శాతం సిలబస్ పూర్తి చేశామన్నారు. ఒక్క నిమిషం నిబంధన అమలు కంటే అందరూ 9 గంటలలోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని.. 9 తరువాత అనుమతి లేదని తెలిపారు. 475 మంది ఇంటర్ పరీక్షల గురించి టెలి మానస్‌కి కాల్స్ చేశారన్నారు. ఈసారి కూడా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ టీచర్స్ ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణకు తీసుకుంటున్నామని శృతి ఓజా వెల్లడించారు.

# నేటి నుంచే మరోరెండు పథకాలు ప్రారంభం

- మొత్తం బిల్లు వినియోగదారుడు కట్టాలి
- బ్యాంకు ఖాతాలో జమ చేయనున్న సర్కారు
- 200 లోపు యూనిట్లన్నింటికీ జీరో బిల్



హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలను ప్రారంభిం చనుంది. ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. ఢిల్లీ నుంచి వర్చు వల్‌గా ఆమె పతకాలను ప్రారంభిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని ప్రారం భించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. చేవెళ్లలో సబ్సిడీ సిలిండర్‌తోపాటు గృహావసరాలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా అందించే గృహలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్నారు. వీటికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతున్నది. ఈ పథకాల విధి విధానాలపై ప్రజల్లో గందరగోళం ఉంది. ఎవరికి వర్తింప జేస్తారు..? రూ. 500 కే సిలిండర్ ఎలా ఇస్తారు..? అమలు ఎలా అన్న సందేహాలు వెంటాడుతున్నాయి. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఎలా అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆధార్ కార్డు, సర్వీస్ నంబర్, రేషన్ కార్డు వివరాల ఆధారంగా వర్తింపజేస్తారనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. దీనిపై సర్కారు క్లారిటీ ఇవ్వనుందని తెలుస్తోంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం రేపటి నుంచి అమలు చేయనున్న మరో పథకం 200 యూనిట్లలోలోపు విద్యుత్ వినియోగించే ఇండ్లకు ఫ్రీ. సాధారణంగా ఇండ్లకు వచ్చే బిల్లింగ్ ఆపరేటర్లు బిల్ చేసి 200 యూనిట్లలోపు నమోదైతే ఆటోమేటిక్ గా జీరో బిల్ వచ్చేలా బిల్ జనరేటెడ్ మెషిన్లను సెట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ పథకం రేపు లాంచ్ అయితే మార్చి నెలలో 200 యూనిట్లలోపు కరెంటు వాడిన వినియోగదారులకు జీరో బిల్లు వస్తుంది. గ్యాస్ వినియోగదారుల్లో నెలకొన్ని గందరగోళంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అర్హులైన లబ్దిదారుకు రూ 500 కే సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తున్న రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు.. హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోను మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా లబ్దిదారుడి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని సమాచారం. గ్యాస్ సిలిండర్ ధర నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఒక్కోచోట ఒక్కో రకంగా ఉంది. హైదరాబాద్‌లో రూ.955 ఉంటే.. మిగత పట్టణాల్లో రూ.970, 974గా ఉంది. ఇందుకు కారణం రవాణా చార్జీల్లో వ్యత్యాసమే. రాష్ట్రంలో 11.58 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీరికి కేంద్రం నుంచి సిలిండర్‌కు రూ.340 రాయితీ లభిస్తోంది. ఉదాహరణకు ఉజ్వల సిలిండర్ ధర రూ.970 ఉందనుకుంటే లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.340 పోను రూ.130ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా జమ చేస్తుంది. మార్కెటింగ్ కంపెనీలకు మహాలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్దిదారుల జాబితాను జిల్లాల అధికారులు గ్యాస్ కంపెనీలకు అందజేశారు. ఇందుకోసం ఈ మేరకు రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లబ్దిదారులకు ఇచ్చే సిలిండర్ల సంఖ్యను బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ మొత్తం ఎప్పటికప్పుడు ఆయిల్ కంపెనీలకు జమవుతుంది. ఆ డబ్బులు సిలిండర్ డెలివరీ అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతోపాటు లబ్దిదారుడి ఖాతాలో జమవుతాయి. అయితే హైదరాబాద్ మహానగరంలో గృహలక్ష్మి పథకం మొదటగా 11 లక్షల మంది వినియోగదారులకే వర్తించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. వీరి వివరాలన్నీ ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు చేరినట్లు సమాచారం. దీంతో మార్చి నెలలో ఈ 11 లక్షల మందికి మాత్రమే సున్నా బిల్లులు జారీ కానున్నాయి. ఈ నేపథ్యంలో అసలు ఎంతమందికి పథకం వర్తిస్తుందనే విషయం ఆసక్తికరంగా మారింది. ప్రజాపాలనలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల ధృవీకరణ పక్రియ, వివరాల సేకరణను విద్యుత్తు సిబ్బంది బిల్లుల జారీ సమయంలో చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పక్రియ ఇంకా కొనసాగుతున్నది. టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో ఇప్పటివరకు 30 లక్షల వినియోగదారుల వివరాలను పరిశీలన పూర్తి చేసిన అధికారులు.. వాటిని సీజీజీకి సమర్పించారు. ఇందులో నగరానికి చెందిన వినియోగదారులు 11 లక్షల మంది మాత్రమే ఉన్నారు. ఆహారభద్రత కార్డు తప్పనిసరి చేయడంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో 55 శాతం మందికి మాత్రమే గృహజ్యోతి వర్తించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. గత డిసెంబర్ ఆఖరులో ప్రారంభించిన ప్రజాపాలనలో జీహెచ్ఎంసీ, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 19.85 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహజ్యోతి మ్యాపింగ్ పక్రియ 11 లక్షల వరకే జరిగినట్లు తెలుస్తున్నది. అయితే మరో 8.85 లక్షల దరఖాస్తుదారులు ఏమయ్యాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు మాత్రం 99 శాతం పూర్తయినట్లు చెబుతున్నారు. కాగా, 16 లక్షల మంది వరకు అర్హులు ఉంటారని అంచనా వేసినప్పటికీ.. ఆహారభద్రత కార్డు ఉన్న వాటి వివరాలనే సీజీజీకి సమర్పించడంతో లబ్దిదారులు తగ్గినట్లు అధికారులు వెల్లడించారు.

## మహిళలు, యువత ప్రధాని మోదీ వెంటే

- దేశప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు
- బిజెపి నేత ఈటెల రాజేందర్

గజ్వేల్,ఫిబ్రవరి26 : మహిళలు, యువత ప్రధాని మోదీ వెంట ఉన్నారని, ఆయనను మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని బిజెపి నేత ఈటెల రాజేందర్ అన్నారు. పదేళ్ల కిందట హైదరాబాద్ పోవాలంటే బాంబులు పేలి చనిపోతారనే భయం ఉండేదని, మోదీ వచ్చాక బాంబుల మోతలు ఆగిపోయాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన గజ్వేల్ నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. విజయ సంకల్పయాత్రలో భాగంగా రాజరాజేశ్వర క్లస్టర్ - మెదక్ లో రోడ్ షో లో ఈటల పాల్గొని ప్రసంగించించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలన ఎటు చూసినా కుంభకోణాలే కనిపించేవని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక పారదర్శక పాలన అందిస్తున్నామని చెప్పారు. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు, ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకంతో పేదలకు వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. బీజేపీ మూడోసారి హ్యాట్రిక్ సాధించి, మోదీ మూడోసారి ప్రధాని అవుతారని ఈటల ఆకాంక్షించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న కోపమే కారణమని.. అందుకే ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కానీ లోక్‌సభ ఎన్నికల్లో సీన్ రివర్స్ అవుతుందని, ప్రధాని మోదీ మీద నమ్మకంతో బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పై ఉన్న కోపంతోనే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లు వేశారని.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. ”మోదీ పేద ఇంటి నుండి వచ్చిన బిడ్డ కాబట్టి పేదల కష్టాలు తీరుస్తున్నారు. దేశంలో ఏ ఒక్కరూ ఇళ్లు లేకుండా ఉండకూడదు అని ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికీ 4 కోట్ల ఇల్లు కట్టించి ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తా అని కేసీఆర్ మోసం చేశాడు. గ్రామపంచాయితీ సిబ్బందికి కూడా మోదీ డబ్బులు పంపించకపోతే జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. చెట్లు, లైట్లు, మోరీలు, రోడ్లు అన్నీ కేంద్ర నిధులతోనే వేస్తున్నారు. సఫాయి కార్మికుల కాళ్లుకడిగి గౌరవం పెంచితే, కేసీఆర్ 1700 మంది ఉద్యోగాలు తీసివేశారు. కరోనా వ్యాప్తి సమయంలో దేశానికి ధైరాన్ని అందించిన వ్యక్తి ప్రధాని మోదీ. ప్రపంచానికి వాక్సిన్ అందించారు. కరోనా సమయం నుండి 5 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. పేదవాడు అధికారంలో ఉంటే ఏం చేస్తాడో చేసి చూపించారు నరేంద్ర మోదీ. 500 సంవత్సరాల కిందట అయోధ్యలో కూలగొట్టిన రామమందిరం తిరిగి నిర్మించారు. అయోధ్యలో రాముడు ఉంటేనే దేశం క్షేమంగా ఉంటుంది అని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టారు. ఒకప్పుడు భారతదేశం నుండి వచ్చారు అంటే విదేశాలలో చిన్న చూపు ఉండేది, కాని ఇప్పుడు గల్లా ఎగురవేసుకుని నేను భారతీయున్ని అని చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చారు’ అని ఈటల పేర్కొన్నారు. ’కాంగ్రెస్ వాళ్లు వస్తే.. ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇస్తా అన్నారు. 4 వేల వృద్ధాప్య పెన్షన్ అన్నారు. 6 వేలు వికలాంగుల పెన్షన్ అన్నారు. రైతులు అప్పుకట్టవద్దు. నేను వస్తే 2 లక్షల మాఫీ అన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు. బస్ ఫ్రీ పెట్టారు కానీ బస్సులు లేవు. మోసం, అన్యాయం లేకుండా పాలన సాగాలంటే మోదీ మళ్ళీ ప్రధాని కావాలి, అందుకే ఈ విజయసంకల్ప యాత్ర చేస్తున్నామని’ మాజీ మంత్రి ఈటల వివరించారు. మల్లన్నసాగర్ లో 9 గ్రామాలు మునిగిపోయాయి.. ఆ రైతులు అడ్డా మీద కూలీగా మారిపోయారని చెప్పారు. ఇళ్లు పోయిన వారికి 250 గజాల జాగా ఇస్తా అన్నారు.. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రి కలెక్టర్ ని తెచ్చి దొంగ పట్టాలు ఇచ్చారు. అవి పనికి రాకుండా పోయాయని మండిపడ్డారు. ప్రాజెక్ట్స్ కి బీజేపీ వ్యతిరేకం కాదు కానీ వెలకట్టలేని బంధం వదిలిపెట్టి వచ్చిన కుటుంబానికి మీరు ఇచ్చే భరోసా ఏమిటి ? వారిని దిక్కులేకుండా చేసింది కేసీఆర్ కాదా ? అని ఈటల ప్రశ్నించారు.

## ఖమ్మం నుంచే పోటీ చేస్తా

- గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు
- కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన



హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎంపీ టికెట్ల కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఆయా ఎంపీ నియోజకవర్గాల్లో ఆశావహులు టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ ఇటీవలే ప్రకటించారు. దీంతో ఏ స్థానానికి ఎవర్ని ప్రకటిస్తారనేది కాంగ్రెస్ పార్టీలో చర్చానీయాంశంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేసి తీరుతాను అని వీహెచ్ తేల్చి చెప్పారు. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నాను. ఖమ్మం ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయంపై పోరాడాను. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ కోసం తన కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్లు ఉన్నారా..? సీఎం రేవంత్ రెడ్డిపై తనకు నమ్మకం ఉంది. కొత్తవాళ్లు టికెట్లు అడిగితే తన లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటీ..? గత ఎన్నికల్లో కూడా తనకు అన్యాయం జరిగిందని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఎంతో మంది నాయకులను తయారు చేశాను. చిన్న వయసులో ఉన్నానని నాకు సీఎం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారు. రేవంత్‌కు నేను సపోర్ట్ చేశాను. ఇకపై కూడా చేస్తాను‘ అని ఆయన అన్నారు. మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదని విమర్శించారు. ఏం ఉద్ధరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. రాముడ్ని తామే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారన్నారు. దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ నేతలు భాష మార్చుకోవాలని హితవుపలికారు. ఇప్పటికైనా ప్రధాని మణిపూర్ వెళ్ళాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు. గుడులు మీ అయ్య జాగీర్లా? అంటూ వీహెచ్ విరుచుకుపడ్డారు. అయితే ఖమ్మం ఎంపీ టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందిని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాను ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని సహచరులతో చెప్పినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఆమెకు టికెట్ ఖరారు కావడంతోనే రేణుకా చౌదరిని రాజ్యసభకు నామినేట్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో వీహెచ్‌కు ఖమ్మం ఎంపీ టికెట్ వస్తుందో.. రాదో వేచి చూడాల్సిందే.

## మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ముద్దుబిడ్డ మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి మద్దతిచ్చే పార్టీల నేతలే టార్గెట్‌గా మోదీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్, ఎన్సీపీ, విపక్ష నేతలే టార్గెట్‌గా బీజేపీ దాడులు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయిందని అన్నారు. బీఆర్ఎస్‌ను బెదిరించేందుకే ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంను సాకుగా వాడుకుంటున్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో మొదట వేటు వేయాల్సింది లెఫ్టినెంట్ గవర్నర్ పైనే అని చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను కాపాడింది ఎవరు? ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న కారణంగానే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. లీడర్ లేని పార్టీగా బీఆర్ఎస్ తయారైందని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా ఉండే కిషన్ రెడ్డిని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించారని చెప్పారు. బిజీగా ఉన్నానని చెబితే కవితకు ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి మినహాయింపు ఇచ్చినట్లు, హేమంత్ సోరెన్, సోనియా గాంధీ లాంటి మిగతా నాయకులకు ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని కాపాడింది బీజేపీనేనని చెప్పారు. అవినీతి పరులను ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు ఇచ్చిన వారిని కూడా వదలమని మందలించారు. తెలుగు రాష్ట్రాలకు బీజేపీ చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ వైపు ప్రజలున్నారని.. బీజేపీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన భవిష్యత్తు ఏఐసీసీ అధిష్ఠానం, సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతుల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ తనను ఒక అస్త్రంగా వాడుకుంటుందేమోనని.. తనకు మంచి అవకాశం వచ్చే ఛాన్స్ ఉందని అద్దంకి దయాకర్ అన్నారు.

## రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

(మొదటిపేజీ తరువాయి)

కొంత ఇబ్బంది పెట్టారు. వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేశాం. వివేకా నందతో పాటు నిర్భయ్ , కేదార్‌లకు పాజిటివ్ వచ్చింది. వివేక్‌కు యూరిన్ టెస్ట్ చేయించాము, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చింది. మొత్తం ఈపార్టీలో 10 మంది ఉన్నట్లు గుర్తించాం. రాడిసన్ హోటల్‌లో గతంలో పార్టీలు జరిగాయి. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తు న్నట్లు గుర్తించాం. వివేకా నంద, నిర్భయ్ , కేదార్ పై కేసులు నమోదు చేశాం. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులు ను కూడా మేము అటాచ్ చేస్తున్నాం అని సీపీ వెల్లడించారు.

## పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

హైదరాబాద్,ఫిబ్రవరి26 : గత బిఆర్ఎస్ సర్కార్.. తన పదేండ్లలో ఎన్నడూ లేనంతగా వందేళ్ల విధ్యంసం చేసిందని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ నష్టాన్ని పూడ్చే ప్రయత్నంలో కసరత్తు చేస్తున్నామని అన్నారు. సింగరేణి కార్మికులు ఉద్యమంలో కీలకంగా ఉన్నారని.. వారికి ప్రమాద బీమాను కోటి రూపాయలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. బ్యాంకులతో ఎంఓయూ చేసుకున్నామని తెలిపారు. గత పాలకులు సింగరేణిని ప్రవేటు పరం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ‘మనం బ్యాంకులకు కట్టాల్సిన అప్పే రూ.70వేల కోట్లు ఉంది. మిగలు రాష్ట్రాన్ని అప్పుల సంక్షోభంలోకి నెట్టారు. ధనదాహానికి బలైన ప్రాజెక్టులను ఏం చేయాలో అర్థం కావడంలేదు. కుంగిన మేడిగడ్డను ఎలా బాగు చేయాలో సలహా ఇవ్వరు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై అసెంబ్లీలో ప్రత్యేక సమావేశాలు పెడ్తాం.. చర్చించేందుకు బిఆర్ఎస్ నేతలు సిద్ధమా? అని సవాల్ చేశారు. . గత ప్రభుత్వ తప్పిదాలను ప్రజలకు వివరిస్తున్నాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. బిఆర్ఎస్, బిజెపి కలిసి కాంగ్రెస్ పై దాడి చేస్తున్నాయి. స్వార్థం కోసం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని వారి విమర్శలను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. తెలంగాణను ఆంధ్రావాళ్ల కంటే ఎక్కువ విధ్యంసం చేసిన ఘనత కెసిఆర్ దే. ఇంకా బిఆర్ఎస్ నేతలు అబద్దాలు చెప్పి.. ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు.. బిజెపి పాలనకు తేడా ఏముంది?. రాష్ట్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సహకరించడంలేదు. హైదరాబాద్ వరదల్లో మునిగితే.. కిషన్ రెడ్డి ఏం తీసుకొచ్చాడు. మూడోసారి మోడీని ఎందుకు ప్రధానిని చేయాలి.. ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి రైతులను కాల్చి చంపడానికా?‘ అని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి సంస్థ కూడా కీలక పాత్ర పోషించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ బీఆర్ఎస్ పాలనలో గత పదేళ్లు సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. 2014లో మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ రాష్ట్రాన్ని కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు తమ వంతు పాత్ర పోషించారని కొనియాడారు.

# ఉద్యోగాల పేరుతో పాలకుల వంచన !

ప్రజలను మోసం అధికారం వెలగబెట్టడంలో అందరూ అందదే. ఒకిరిని మించి ఒకరు హామీలు గుప్పించి మోసాలకు పాల్పడుతున్నారు. రాజకీయాల్లో అధికారం కోసం,పదవులు కోసం ఎంతకైనా తెగిస్తారని మన పాలకులు రుజువు చేస్తున్నారు. కేంద్రంలోని మోడీ మొదలు రాష్ట్రాల్లో అధికారం వెలగబెడుతున్న సిఎంలు కూడా ఇందుకు అతీతం కాదు. తెలంగాణలో అడ్డంగా,నిలువుగా కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారు. లక్షా40వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. పేపర్ లీకేజీలతో ఉద్యోగాలే భర్తీ చేయకున్నా అంతకు ముందు ఉద్యోగాలు భర్తీ చేశామని కుటుంబమంతా బుకాయించింది. బాకా పత్రికలు నిజమేనని రాశాయి. అడ్డంగా దోచుకుని రాజకీయంగా అధికారం కోల్పోవడంతో ఇప్పుడు తట్టుకోలేకపోతున్నది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని దుస్థితిలో ఎదురుదాడికి దిగుతోంది. ఇకపోతే ఎపిలో కూడా జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను, ఉద్యోగులను కూడా మోసం చేసింది. మొన్నటికి మొన్న డిఎస్సీ ప్రకటించి..అదికూడా అందని ద్రాక్షగా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే పాలకులు అనేక విధాలుగా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రజలను మోసం చేయడం, వంచించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజానికి మంచిపనులు చేసివుంటే ప్రజలు నేరుగా ఓటేస్తారు. ఇదే ప్రభుత్వం కావాలని కోరుకుంటారు. కానీ అధికారం, అరాచకం,రాజకీయం, బంధుప్రీతి, అవినీతి కలగవడం వల్ల ప్రజల సంక్షేమం కనిపించడం లేదు. లక్ష్యం లేని పాలన సాగిస్తున్నారు. ఇందుకు ఎవరు కూడా అతీతులు కాదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ఏలుబడిలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఉపాధది కరువయ్యింది. బతకడమెలా అన్న ఆందోళన కలుగుతోంది. ధరలు దాడి చేస్తున్నాయి. ఇటీవల వెలువడ్డ లక్నో ఐఐఎం నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. జాతీయ శాంపిల్ సర్వే, ఉద్యోగ నిరుద్యోగ సర్వే, పీరియాడిక్ లేబర్ నివేదికల గణాంకాలను మధించి, ఉద్యోగ కల్పనలో మోడీ ప్రభుత్వం చేతులెత్తేసిన వైనాన్ని ఈ పరిశోధన తేటతెల్లం చేసింది. దేశంలో ప్రతిఏటా పట్టభద్రులు పెరుగుతున్నా అందుకు తగ్గట్టు ఉద్యోగ కల్పన జరగలేదని, పైగా అది నానాటికీ తీసికట్టుగా తయారవుతుందని ఈ నివేదిక పేర్కొంది. ఈ తాజా అధ్యయనం ఒక్కటే కాదు; గత కొన్నేళ్లుగా దేశంలో ఏ గణాంక సంస్థ సర్వే చూసినా పాలకుల 'అభివృద్ధి' కబుర్లలోని డొల్లతనం బట్టబయలు అవుతుంది. ఉద్యోగం అంటే ఒక కుటుంబానికి శాశ్వతమైన భరోసా. పౌరుల, తద్వారా దేశం స్థిరమైన భవిష్యత్తుకు బాసట. కానీ, ఉదార ఆర్థిక విధానాలు ముమ్మరంగా అమలవ్వటం మొదలయ్యాక ఈ నమ్మకానికి గండి పడిందిచేకూరుస్తూ కోట్లాది మంది సామాన్యులూ అరకొర వేతనాలతో, భద్రత లేని కొలువులతో దినదిన గండంగా బతుకునీడ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వరంగంలోనూ, ప్రయివేటురంగంలోనూ తీవ్రమైన ఉద్యోగ అభద్రత నెలకొంది. పాలకులు పెద్ద పెద్ద కార్పొరేట్ల కంపెనీలకు వేల కోట్ల రాయితీలను కట్టబెట్టి, స్థానికంగా ఎక్కువ ఉపాధిని కల్పించే చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఎండగట్టారు. పేరుకు మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ అట్టహాసం చేసినప్పటికీ- గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరిగింది. 20-34 ఏళ్ల వయసు గల యువతలో నిరుద్యోగిత పెరగటంపై నెల క్రితం వెల్లడైన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సిఎంఐఇ నివేదిక కూడా ఆందోళన వ్యక్తం చేసింది. 2019తో పోలిస్తే మన జిడిపి 2023 నాటికి 16 శాతం పెరిగింది. కానీ, ఆ మేరకు ఉద్యోగ కల్పన పెరగలేదు. సంపద కొంతమంది దగ్గరే పోగు పడుతూ ఉండడం వల్ల, అన్ని రంగాల్లోనూ గుత్తాధిపత్యం చోటు చేసుకుంటూ ఉండడం వల్లా- దేశం ఎదుర్కొంటున్న వైపరీత్యం ఇది. ఒకపక్క ఆర్థిక వృద్ధి కనపడుతున్నా, మరోపక్క అది ఉద్యోగ సృష్టికి దోహదపడకపోవడం

ఈ ఉదార ఆర్థిక విధానాల తాత్పర్యం. ఉద్యోగ కల్పన పేరుతో బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అనేక రాయితీలూ, ప్రోత్సాహకాలూ కల్పిస్తోంది. కానీ, ఆ మేరకు వారు ఉపాధి అవకాశాలను సృష్టించటం లేదు. ప్రభుత్వం వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, ఆ పనికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చేసింది. పైగా వేలాదిమందికి ఉద్యోగ భద్రతను కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నీరుగార్చటం, కార్పొరేట్లకు కట్టబెట్టటం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతోంది. ఉన్న ఉద్యోగాలకు దారుణంగా కోత పెడుతోంది. ఈ వాస్తవాలను ప్రజలూ, నిరుద్యోగ యువతీ యువకులూ గ్రహించి ఇప్పుడు ఓటేయాల్సి ఉంది. ఎన్నికల వేళ మరోమారు దగా చేయడానికి వస్తున్న అధికారంల వెలగబెడుతున్న పార్టీలను, గతంలో వెలగబెట్టిన పార్టీలను నిఅదీయాలి. లేకుంటే మోసం పోవం ఖాయం.

దేశంలో 1987 నుంచి 2005 వరకూ ఎంతోకొంత ఉద్యోగ కల్పన ఉండేది. ఆ తరువాత తిరోగమనం మొదలైందని ఈ నివేదిక పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం 2021 నాటికి దేశంలో 55.61 కోట్ల మంది ఉద్యోగులు ఉండగా, అందులో 30 కోట్ల 52 లక్షల మంది అంటే 54.9 శాతానికి పైగా తమకు తాము సొంతంగా బతుకు తెరువు వెతుక్కున్న వారే! వ్యాపారం చేస్తున్నవారు, చిన్నదో పెద్దదో స్వయం ఉపాధి ఉన్నవారూ ఈ ఉద్యోగ లెక్కల్లో ఉన్నారు.

మిగతా వారిలో 12. 67 కోట్లమంది అంటే 22.8 శాతం మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు. మిగతా 12.5 కోట్ల మందీ 22.3 శాతం ఏ భద్రతా లేని క్యాజువల్ ఉద్యోగులు! ప్రజలకు స్థిరమైన ఉద్యోగ ఉపాధులు సమకూరినప్పుడే కొనుగోలు శక్తి పెరుగుతుంది. కానీ, మోడీ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగూ వేయకుండానే యువతను వంచిస్తోంది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యం కావాలి.

# మసకబారుతున్న సిబిఐ సమర్థత

## కేసులను తేల్చడంలో నిర్లక్ష్యం

## ఐదేళ్లయినా కొలిక్కిరాని వివేకా హత్యకేసు

కడప,ఫిబ్రవరి26 : సిబిఐ చేపడుతున్న కేసుల్లో ఎన్ని నిజాలు నిర్ధారణ అయ్యాయో తెలియడం లేదు. ఎన్ని కేసులు బయటకు వచ్చాయో తెలియడం లేదు. ఇటీవలి కాలంలో కొన్ని కేసులు మాత్రం కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయి. లిక్కర్ కేసులో నిజాలు రాబట్టలేకపోయారు. అంతెందుకు ఐదేళ్లయినా వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో తేల్చలేదు. నిర్ధారించలేదు. సరికదా కేసును కొలిక్కి తీసుకుని రాలేదు.



ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న వారంతా అమయకులని సిఎం జగన్,సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. సొంత చిన్నాన్న హత్యకేసును కొలిక్కి తేవాలన్న దక్షత కూడా లేకుండా పోయింది. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ.. అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయంగా ఆమె ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్‌కు బదలాయించిన తరవాతనే కొంత

కదలిక వస్తోంది. అయినా సిబిఐ కూడా దీనిని తేల్చలేక పోయింది. వివేకా హత్యను ఎవరో కానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా...విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడం తో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు. పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఎటూ తేల్చకపోవడంతో సిబిఐ పనితీరుపైనా అనుమానాలు పెరుగు తున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్‌గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారని అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరఫున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్‌ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్‌కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్‌పై సీరియస్‌గా మద్దతు దక్కడం లేదు. ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా నిజాలు వస్తాయని భావించినా..సిబిఐ కూడా తేల్చలేకపోయింది. సిబిఐ కూడా కేసులు తేల్చడంలో పూర్తిగా విఫలం అవుతోంది.

# ఎపిలో ఇందిరమ్మ అభయం

- ఇంటికో ఐదువేలు పంచుతాం
- ఇదే తమ మొదటి గ్యారెంటీ
- ప్రత్యేకహోదాకు మోకాలడ్డిన బాబు, జగన్
- కేంద్రం మెడలు వంచడంలో ఇద్దరూ విఫలం
- అనంత సభలో వైఎస్ షర్మిల విమర్శలు



అనంతపురం,ఫిబ్రవరి26 : వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ మొదటి గ్యారంటీ ప్రకటించింది. 'ఇందిరమ్మ అభయం' పేరుతో మొదటి గ్యారెంటీని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళా పేరు మీదనే చెక్కు పంపిణీ చేస్తామని అన్నారు. అనంతపురం పట్టణంలో ఏపీసీసీ నిర్వహించిన 'న్యాయ సాధన సభ' భారీ బహిరంగ సభలో ఆమె ఈ ప్రకటన చేశారు. అలాగే ఎపికి ప్రత్యేకమోదా తేవడంలో బాబు, జగన్ ఇద్దరూ విఫలం అయ్యారని మండిప డ్డారు. ఈ ఇద్దరి వల్లనే పదేళ్లు అయినా ప్రత్యేకహోదా లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి పునాదులు వేసింది. మెట్టు మెట్టు కట్టుకుంటూ నిర్మాణం చేసింది. ఇదే కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రం కోసం ఒక గ్యారెంటీ ఇస్తుంది. ఇంటింటికీ రూ.5 వేలు. పేద కుటుంబాలు నిర్భయంగా బ్రతికే పథకం ఇది. పేదరికం నిర్మూలన కోసం ఇందిరమ్మ అభయం. అసమానతలు తొలగింపు కోసం ఈ నూతన ఆలోచన చేశాం. ప్రతి ఇంటికి అండగా నిలబడేది ఇందిరమ్మ అభయం. ప్రతి ఇంటికి మహిళ పేరుమీదే ఈ రూ.5 వేలు ఇస్తాం. కాంగ్రెస్ హయాంలో దివంగత వైఎస్సార్ ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేశారు. మళ్ళీ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం. రాష్ట్రం ఏర్పడిన 10 ఏళ్లలో పది అడుగులు కూడా ముందుకు పడలేదు' అని వైఎస్ షర్మిల్ అన్నారు.మాజీ సీఎం చంద్రబాబు, ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డిపై వైఎస్ షర్మిల మండిపడ్డారు. వీరిద్దరి పాలనలో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ఈ 10 ఏళ్లలో పట్టుమని 10 కొత్త పరిశ్రమలు కూడా రాలేదని, పదేళ్లలో పట్టుమని 10 ఉద్యోగాలు కూడా రాలేదని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాలు వేగంగా అభివృద్ధిలో దూసుకు పోతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనక్కు నెట్టిన ఘనత చంద్రబాబు, జగన్‌ది అని వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ' మొదటి 5 ఏళ్లు బాబు మోసం చేశాడు.. తర్వాత జగన్ అన్న మరో 5 ఏళ్లు మోసం చేశాడు. తిరుపతిలో నిలబడి మోదీ 10 ఏళ్లు హోదా ఇస్తామని చెప్పాడు. అదే వేదికగా చంద్రబాబు 15 ఏళ్లు కావాలని అడిగాడు. కానీ అధికారంలో వచ్చాక చంద్రబాబు హోదా విషయాన్ని మరిచిపోయారు. ప్రత్యేక హోదా కోసమే బీజేపీతో పొత్తు అని చెప్పారు. ప్రత్యేక హోదా ఆంధ్ర ప్రజల హక్కు అన్నారు. ప్రత్యేక హోదాతో రాష్ట్రాన్ని నవ్యాంధ్ర, స్వర్ణాంధ్ర చేస్తా అన్నాడు. హోదా అవసరం అన్న నోటితోనే ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా అన్నారు. హోదా జగన్‌తో సాధ్యమని నమ్మితే అధికారం అనుభవిస్తూ ఒక్క ఉద్యమం చేయలేదు. హామీ ఇచ్చినట్టుగా ఎంపీలు రాజీనామాలు కూడా చేయలేదు. ఢిల్లీలో దీక్షలు చేయలేదు. కనీసం కేంద్రాన్ని ఏనాడూ బెదిరించలేదని జగన్, చంద్రబాబుపై వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా రాకపోవడానికి ప్రధాన కారణం ఓవైపు చంద్రబాబు అయితే, మరోపక్క వైఎస్ జగన్ అని ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఇద్దరూ కలిసి బీజేపీ మెడలు వంచి ఉండి ఉంటే.. ఈపాటికి ప్రత్యేక హోదా వచ్చుండేదని అన్నారు. ఊసరవెల్లి కూడా చంద్రబాబు వద్దే రంగులు మార్చడం నేర్చుకుందని వైఎస్ షర్మిల అన్నారు. సీఎం అయ్యాక చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ అన్నారని షర్మిల గుర్తు చేశారు. ఎవరైనా ప్రత్యేక హోదా కోసం నిరసనలు చేస్తే వారిపై కేసులు పెట్టి జైల్లోకి తోయించారని ఆరోపించారు. ఆ రోజు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా కోసం ఎన్నో దీక్షలు, ధర్నాలు చేశారని షర్మిల గుర్తు చేశారు. ప్రత్యేక హోదా కోసం ఎంపీలు అందరం మూకుమ్మడి రాజీనామాలు చేద్దామని జగన్ పిలుపు ఇచ్చిన విషయాన్ని షర్మిల ప్రస్తావించారు. ప్రత్యేక హోదాను జగన్ తెస్తారని ప్రజలు నమ్మి ఓటేస్తే.. అధికారంలోకి వచ్చాక ఒక్కసారి అయినా ప్రత్యేక హోదా కోసం నిజమైన ఉద్యమం చేశారా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.' ప్రత్యేక హోదా కోసం జగన్ ఎప్పుడైనా ఢిల్లీలో ధర్నా చేశారా? ఇప్పుడున్న ఎంపీలతో మూకుమ్మడి రాజీనామాలు ఎందుకు చేయించలేదు? కనీసం బెదిరించలేదు? అటు చంద్రబాబు, ఇటు జగన్ ఇద్దరూ ప్రత్యేక హోదాను విస్మరించారు. ప్రత్యేక హోదా రానందునే ఏపీకి పరిశ్రమలు రాలేదు. అందుకే యువతకు ఉద్యోగాలు కూడా రాలేదు. చంద్రబాబు, వైఎస్ జగన్ ఇద్దరూ బీజేపీతో అంటకాగారు. ఆ పార్టీకి బానిసలుగా మారారు. బీజేపీకి మనకు ఏం ఇచ్చింది? మనకు ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే.. ఎలా పొత్తులు పెట్టుకున్నా అడిగేవారు కాదు. కానీ, ఏపీకి బీజేపీ అన్యాయం చేస్తున్నా కూడా ప్రశ్నించకపోగా.. అదే పార్టీతో పొత్తులు పెట్టుకుంటుంటే.. ప్రజలకు ద్రోహం చేస్తున్నట్లు కాదా? అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖర్గే, కెవిపి, రఘువీరా, శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారమే గంటా రాజకీయ లక్ష్యం

## ఇన్నాళ్లూ అంటీముట్టనట్లుగా వ్యవహారం

విశాఖపట్టణం,ఫిబ్రవరి26 : ఎపిలో తిరిగి అధికారమే లక్ష్యంగా టిడిపి యుద్ధం తరహాలో అధికార వైసిపిపై పోరాడుతోంది. వివిధ సమస్యలే కావచ్చు..లేదా నిర్ణయాలు కావచ్చు ప్రభుత్వం తీరుపై మండి పడుతోంది. ఎక్కడిక్కడ నేతలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడుతున్నారు. వైసిపి పాలనను నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ఒకప్పుడు టిడిపిలో అధికారం వెలగబెట్టి, మంత్రిపదవిని అనుభవించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాత్రం ఆరునెలల క్రిత వరకు అంటీముట్టనట్లుగా ఉన్నారు. ఆయన వైసిపిలోకి వెళతారని ఒకసారి, జనసేనలోకి వెళతారని మరోసారి, బిజెపిలోకి కూడా వెళతారని ప్రచారం సాగింది. గతంలోనే ఆయన వైసిపిలోని వెళ్లాలని ప్లాన్ వేసుకున్నా ఎందుకనో బెడిసికొట్టింది. దీంతో అటు అధికార పార్టీలోకి వెళ్లలేక..ఇక టిడిపిలో ఇమడలేక రాజకీయ దోబూచులాడారు. వైసిపిలోకి వెళ్లాలనుకున్నా విజయసాయి అడ్డుపడడంతో వెనక్కి తగ్గారు. అలాగని టిడిపిలో చురుకుగా లేరు. మూడున్నరేళ్లుగా ఇదే ఆయన అనుసరించారు. దాదాపుగా వైసిపిలో చేరుతారనుకున్న సమయంలో ఆనాటి మంత్రి అవంతి శ్రీనివాస్ అడ్డుపుల్ల వేశారని ప్రచారం జరిగింది. మొత్తంగా అధికారం ఉంటే తప్ప నిలబడని రాజకీయ వ్యవహారాన్ని గంటా అలవర్చుకున్నారు. వైసిపిలో చేరివుంటే ఏదో ఒక పదవిని తగిలించుచుకుని చురుకుగా తిరిగే వారేమో అని రాజకీయాల్లో చర్చ సాగింది. ఇకపోతే విశ్వాఖ ఉద్యమ సమయంలో ఇచ్చిన రాజీనామాను వ్యూహాత్మకంగా స్పీకర్ సీతారామ్ ఇటీవల ఆమోదించి ఝలక్ ఇచ్చారు. ఇప్పుడేమో గంటా తనసీటు ఎక్కడ అంటూ గంట కొడుతూ బయలుదేరారు. చంద్రబాబు ఏమి హామీ ఇచ్చారో తెలియదు కానీ...భీమిలి కోసం పట్టుబడుతున్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న కాపు నేతగా గుర్తింపు ఉన్నా..రాజకీయంగా మాత్రం అధికారపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. అలాగే అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పుడూ వార్తల్లో నిలిచేందుకు తాపత్రయ పడతారు. రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోవాలనే తాపత్రయం ఆయనలో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందినా, టిడిపి అధికారం కోల్పోవడంతో ఆయన రాజకీయ స్తబ్దత పాటించారు. పార్టీకి, ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండలేదు. పార్టీకోసం బహిరంగ వేదికలపైకి వచ్చిన సందర్భం లేదు. వైసిపిలోకి వెళ్లలేక పోయినా టిడిపిలో అయినా రాజకీయంగా చురుకుగా ఉండలేదు. అలాగే చంద్రబాబుతో సఖ్యత కొనసాగించలేదు. ఈ క్రమంలో చంద్రబాబుతో దూరం పెరిగిందనే ప్రచారం ఉంది. ఉత్తరాంధ్రలో పార్టీ పటిష్టత, భవిష్యత్ ప్రణాళికల కోసం చంద్రబాబు ఎమ్మెల్యేలతో ముఖాముఖీ సమావేశం అయిన సందర్భంలోనూ ...గంటా ఎక్కడా కానరాలేదు. దీంతో అసలు ఏం జరుగుతుందనే ఉత్సుకత రాజకీయ వర్గాల్లో రేకెత్తింది. మరోవైపు అధినేతతో కనీసం ఫోన్‌లో అయినా చర్చించేందుకు రావడం లేదు. ఉత్తరాంధ్రలో కూడా టిడిపి గట్టిగా పోరాడుతున్నా ఆయన మాత్రం అంటీ ముట్టనట్లుగా వ్యవహరించారు. చాలాకాలంగా గంటా శ్రీనివాస్ పక్కపార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారం సాగింది. మొదట్లో వైసీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసినా వర్కవుట్ కాలేదు. మాజీమంత్రి అవంతి, ఎంపీ విజయసాయిరెడ్డి వంటి వారు బహిరంగ వేదికలపైనే వ్యతిరేకించారు. ఆ తర్వాత టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న గంటా.. మధ్యలో కాస్త యాక్టివ్ రోల్ తీసుకునేందుకు ప్రయత్నించారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికే రెండుపార్టీలు ఒక అవగాహనకు వవచ్చాయి. ఈ తరుణంలో గంటా ఇప్పుడు రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. తనకు కోరుకున్న భీమిలి సీటు కావాలని పట్టుబడుతున్నారు. మొత్తంగా రాజకీయంగా లబ్ది కలిగితే తప్ప కదలని స్థితిలో ఇప్పుడు గంటా శ్రీనివాసరావు ఉన్నాడన్న ప్రచరం సాగుతోంది.

# కోతుల బెడదతో ప్రజల ఆందోళన

- పళ్ల మొక్కల పెంపకం ద్వారా ఉపశమనం
- అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెట్ల పెంపకం



వరంగల్,ఫిబ్రవరి26 : కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయితే అవేవీ సాధ్యం కాలేదు. ఇదంతా ప్రచారానికి పరిమితం అయ్యింది. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పున హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకంలో భాగంగా హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కానీ కోతుల బెడద నివారణకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

# గొర్రె, మేకల కార్పొరేషన్ చైర్మన్ కురుమలకే ఇవ్వాలి

## జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్



**జగిత్యాల ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):** కురుమల కుల ప్రస్తావన గొర్రె మేకలతోనే ఉంటుందని దశాబ్దాలుగా కురుమలు నెలలుగా కుటుంబాలకు దూరంగా ఉంటూ గొర్ల మేకలను అడవుల్లో మెపుకుపోతూ జీవిస్తారని ఈ నేపథ్యంలో తెలంగాణలో గొర్రెమేకల కార్పొరేషన్ చైర్మన్ పదవి కురుమలకే కేటాయించాలని జగిత్యాల జిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్ కోరారు. సోమవారం జగిత్యాల మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కురుమ కులస్తుల ప్రస్తావన ప్రాచీన కాలం నుంచి ఉ ందన్నారు. దేశంలోని ఉత్తరాది రాష్ట్రాల్లో మెజారిటీ యాదవ రాష్ట్రాలలో అక్కడి కురుమలు కురుబ క్రింద ఆటవిక జీవనం పొందుతున్నారన్నారు. కొన్ని రాష్ట్రాల్లో కురుమల ఆటవిక జీవనాన్ని గుర్తించి ఎస్టీలుగా నిర్ణయించారని హరీష్ పేర్కొన్నారు. అడవులతో గొర్రె మేకలతో ఇంత అనుబంధం ఉన్న కురుమలకే తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రె మేకల కార్పొరేషన్ చైర్మన్ పదవి కురుమలకే కేటాయించి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జగిత్యాల జిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్ కోరారు.

# ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి



**ధర్మసాగర్ ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):** ఎస్సారెస్పీ కెనాల్ లో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నరసింగారావుపల్లి దూడ రఘుతేజ అనే వ్యక్తి తన స్నేహితుడైన మండల అరుణ్ కుమార్ తాత దశదినకర్మకు నరసింగారావుపల్లి గ్రామానికి వచ్చి తన స్నేహితుడు మండల అరుణ్ కుమార్, తన బావ రోహిత్, దూడ రఘు,ఎల్కుర్తి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్దకి బహిర్భూమికి రాగా నీటి కోసమై రఘు కెనాల్ లోకి దిగబోతుండగా ప్రమాదవశాత్తు కెనాల్లో పడినీటిలో మునిగి చనిపోయాడు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల 20 నిమిషాల వరకు ఎల్కుర్తి గ్రామస్తులైన కొలిపాక శివ, జోగు రమేష్, బి రాజేష్,గోనెల చంటి,చిలుక కిషోర్,బి మధుకర్, విజయ్ కుమార్,రాజేష్ ఆధ్వర్యంలో కెనాల్ లో నుండి శవాన్ని బయటకు తీయుటకై ఈత కొడుతూ ఒక కిలోమీటర్ దూరం వరకు కెనాల్ అంతా ఈదుతూ శవాన్ని గుర్తించి వెలికి తీయడంలో వీరందరూ సహాయపడ్డారు. మృతుడు రఘుకి వరసకి అన్న అయిన దూడ పవన్ కుమార్ అనేవ్యక్తి దరఖాస్తు ఇవ్వగా ఇట్టి దరఖాస్తుపై ధర్మసాగర్ పోలీస్ కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు బిల్లా యాదగిరి సహాయం

**వేలేరు ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):**



వేలేరు మండల కేంద్రాలోని సోమవారం చెందిన కనకం మణెమ్మ మరియు కొయ్యడ వెంకటయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. ఈరోజు వారి ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం చొప్పున రెండు కుటుంబాలకు 100 కేజీలు (ఒక క్వింటాను) బియ్యాన్ని సహాయంగా మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి అందించారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, చిరంజీవి, మల్లయ్య, పెరుమయ్య, దయాకర్, శ్రావణ, మొగిలి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం

## శుభాకాంక్షలు తెలిపిన గాదె రఘునాథ్ రెడ్డి



**చిగురుమామిడి ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ యూనియన్ లీడర్ కే. శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది నూతనంగా తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్గ నియామకము అయిన శ్రీనివాస్ రెడ్డిని ఆంధ్రజ్యోతి ప్రతినిధి నగునూరి శేఖర్ తో కలిసి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డితో కలిసి వేరువేరుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నీ శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల లోనే జర్నలిస్టుల సమస్యల కొరకు వెంటనే ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించడం అభినందనీయం అన్నారు.

# శ్రద్ధాంజలి ఘటించిన తంగేళ్లపల్లి రమేష్, గొర్రె మహేందర్

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):**



హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామంలో మరణించిన ముప్పు రామస్వామి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ అదేవిధంగా ఇంద్రనగర్ గ్రామంలో ఇటీవలే మరణించిన సుంకనపల్లి. దుర్గయ్య వారి కుటుంబ సభ్యులు భార్య పద్మ కుమారులు వెంకటేష్ రమేష్ పుష్పలీలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని పొన్నం యువసేన ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం తంగళ్ళపల్లి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెల్తూరి రత్నాకర్, కేశవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్, ముప్పు రమేష్, లంగయ్య సంపత్, మోడం రాజన్న, సమ్మయ్య, పోలు లక్ష్మణ్, చిట్టి సారంగపాణి, అంబాల స్వామి మరియు ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల రమేష్ కదారి సుధాకర్, ఎల్లయ్య దాసారపు చిరంజీవి, కదారి మహేష్, గొర్రె తిరుపతి, తాండూర్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

## జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**జగిత్యాల ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):**

జగిత్యాల జిల్లాలో ఫిబ్రవరి 28 నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 2024 ప్రారంభం కాబోతున్నాయి జిల్లాలో మొత్తం 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో 13 ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి.విద్యార్థుల వివరాలు పరీక్షలకు హాజరయ్యే మొత్తం విద్యార్థులు 14542 జనరల్ విద్యార్థులు 12400 ఒకేషనల్ విద్యార్థులు 2142 హాజరు కాబోతున్నారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి. విద్యార్థులకు సరిపడా డ్యూయల్ డేస్కులు మరియు తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఒక నిమిషం లేటు అయినా అనుమతి లేదు నిబంధన అమల్లో ఉన్నది. కావున విద్యార్థులు దూర ప్రాంతాల నుండి సకాలంలో పరీక్ష కేంద్రం చేరడానికి టిఎస్ఆర్టిసి వారి సహకారంతో ఆయా రూట్లలో బస్సు సమయాలను రీ షెడ్యూల్ చేయబడ్డాయి. 45 నిమిషాలు ముందుగానే పరీక్షా గదిలోకి విద్యార్థులను అనుమతిస్తారు. ఫ్లయింగ్ సిట్టింగ్ స్క్వాడ్లు జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు నాలుగు సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయబడ్డాయి. వీరితోపాటు డిఈసి బృందము పరీక్ష ల కన్వీనర్ ప్రతిరోజు పరీక్షల నిర్వహణను పరిశీలిస్తూ ఎలాంటి కాపీ జరగకుండా చూస్తారు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్లు మరియు ప్రింటెడ్ మెటీరియల్ వెంట తీసుకోరావద్దని ఈ సందర్భంగా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కావద్దు ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థినీ విద్యార్థులు టెలిమానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 లేదా 1800 914 416 కు ఫోన్ చేసి వారిని సంప్రదించాలన్నారు. ఈ ఉచిత సర్వీస్ రోజులో 24 గంటలు అందుబాటులో ఉంటుంది. టెలిఫోన్ ద్వారా విద్యార్థుల మానసిక ఆందోళనను తొలగించడానికి ప్రయత్నిస్తారు. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బంది కల్పించకూడదు. ఎవరైనా కళాశాల మేనేజ్మెంట్లు ఇబ్బంది కల్పిస్తే పరీక్షల కన్వీనర్ మొబైల్ నెంబర్ 7997994356 కు ఫోన్ ద్వారా తెలుపాల న్నారు. ఇతర ఏదైనా సమస్యలు ఇబ్బందులు ఉన్నట్లయితే ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడ్డ కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబర్ 8500470642 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చును.

# బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సందర్శన

## కిషన్ రెడ్డి కి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుల నిరసన



**మల్లాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):** బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సందర్శన కు నిరసనగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ముందు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన చేయడం జరిగింది. అనంతరం రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ వేసిన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి చైర్మన్ గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కి,సభ్యులు ఏ మ్మెల్సీ జీవన్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెరా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, మల్లాపూర్ మండల ఫిషేర్మన్ అధ్యక్షులు రొద్ద రాజు, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజు, రేగుంట గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం భూమానందం, కల్లెడ గంగాధర్, యండి జఫర్, పల్లె శేఖర్, నేరేళ్ళ రాజారెడ్డి, ఇప్పపల్లి గణేష్, కోరే రాజ్ కుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన సద్దాం హుస్సేన్

**వేలేర్ ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):**



వేలేరు మండల కేంద్రం లోని 8వ వార్డుకు చెందిన కొత్తకొండ దేవస్థానం మాజీ డైరెక్టర్ మరం శ్రీశైలం మరియు వారి కూతురు శిరిష ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో గాయపడి ఇరువురికి కాల్లు విరిగి హస్పిటల్ నుండి సర్జరీ అయి ఇంటికి వచ్చిన అనంతరం విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్ మండల యూత్ కాంగెస్ పార్టీ అధ్యక్షులు సద్దాంహుస్సేన్ వారితోపాటు మండల పదాన కార్యదర్శి అక్కల శంకర్, సలహాదారులు కాసిం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, ప్రదాన కార్యదర్శి జెట్టి అరవింద్, మోతె శివప్రసాద్, మనోజ్, సోషల్ మీడియా ఇంచార్జ సలీం మాలిక్ పాల్గొన్నారు.

# నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు కావలసిన వనరులతో సిద్ధం

## జి. సత్యనారాయణ, టీఎస్ ఎన్పీడీసీఎల్



**జగిత్యాల ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):** జిల్లాకు ఫిబ్రవరి నెలకు గాను రోజువారీ కేటాయించిన కోటా 3.546 మిలియన్ యూనిట్లకు గాను 24 గంటల నిరంతరాయ సరఫరా చేస్తూ పెరిగిన డిమాండ్ కు సరఫరా జిల్లాలో ఇచ్చిన రోజు వారి కోటా కంటే అధికముగా 25-02-2024 నాడు 4.732 ఎం యూ 24-02-2024 నాడు 5.136 ఎం యూ, 23-02-2024 నాడు 5.190 ఎం యూ, 22-02-2024 నాడు 5.11ఎం యూ టీఎస్ ఎన్పీడీసీఎల్ సంస్థ ద్వారా విద్యుత్ సరఫరా నిరంతరాయముగా చేస్తున్నామని ఎస్ ఈ జి. సత్యనారాయణ అన్నారు. రాబోయే వేసవి సీజన్ దృష్ట్యా రోజురోజుకు పెరుగుతున్న లోడ్ కు సరిపడా కావలసిన అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తూ, కావలసిన వనరులను సమకూర్చుకొని సిద్ధంగా ఉన్నామని రాబోయే విద్యార్థుల పరీక్షల సమయంలో, పోలియో సెంటర్ల వద్ద, మరియు వేసవిలోకూడా నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడానికి అన్ని సబ్స్టేషన్ల పరిధిలో గల ఫీడర్ల వారీగా ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్ చేస్తున్నామన్నారు. తమ సిబ్బంది 24 గంటలు కష్టపడి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి సబ్ డివిజన్ వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు అందిస్తున్నామని జి. సత్యనారాయణ, ఎస్ ఈ,టిఎస్ఎన్ పిడిసిఎల్, జగిత్యాల ప్రకటనలో తెలిపారు.



జగిత్యాల పట్టణం లోని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద చేపల మార్కెట్ లో జరుగుతున్న మరమ్మత్తుల పనులను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



# అంగరంగ వైభవంగా అతిరుద్ర మహాయాగం ప్రారంభం

**లక్సెట్టిపేట ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):**



చతుర్వేద స్వాహాకార పురస్సర శత చండి ప్రయుక్త అతిరుద్ర మహా యాగం లక్షెట్టిపేట పట్టణ పురోహితులు కొత్తపల్లి లక్ష్మీ భరద్వాజ శర్మ వైదిక నిర్వహణలో,చికిలి అగస్త్య శాస్త్రి ఘనపాటి ఆచార్యత్వములో, చికిలి వశిష్ట నారాయణ శాస్త్రి ఘనాపాటి బ్రహ్మత్వములో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మహానంద టాకీస్ ఎదురుగా 26 - 02-2024 సోమవారం నుండి 1 -03-2024 శుక్రవారం వరకు కొనసాగునని పట్టణ పురోహితులు కొత్తపల్లి పవన్ కుమార్ శర్మ, కొత్తపల్లి ఫణీంద్ర కుమార్ శర్మ ,కొత్తపల్లి భరద్వాజ శర్మ , హనుమాన్ మందిర్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు సంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని తెలిపారు. తొలిరోజు సోమవారం గురు వందనము, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, రక్షాబంధనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పర్యగ్నికరణ పూర్వక శాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, సహస్ర మోదక లక్ష్మీ హవనము, రుద్ర హవనము నిర్వహించారు. సాయంత్రం యధావిధిగా అతి రుద్ర పారాయణం చండీ పారాయణం ,చతుర్వేద స్వస్తి, విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు.

# రచయిత జీవిత అనుభవాలే కవన తీగ కవిత సంకలనం

## కవి శాఖమూరి రవి

## జనగామలో ఘనంగా కమన తీగ పుస్తకావిష్కరణ సభ

**జనగామ ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):**




స్థానిక జనగామ హైదరాబాద్ రోడ్డు విజయ ఫంక్షన్ హాల్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక, స్వేచ్ఛ పబ్లికేషన్స్ మరియు జె ఎస్ కె ట్యూన్స్ సంయుక్త ఆధ్వర్యంలో యువ కవి,సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ రచించిన కవన తీగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేదిక కన్వీనర్ జి. కృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విరసం శాఖమూరి రవి పాల్గొనగా, కవి గాయకులు యోచన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కవన తీగ పుస్తక సమీక్షను కవి గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి చేశారు. ముఖ్యఅతిథి శాఖమూరి రవి మాట్లాడుతూ చిన్నవయసులోనే సాయి తన జీవిత అనుభవాల నుంచి కవన తీగ పుస్తకాన్ని రచించారని అన్నారు. పుస్తకావిష్కరణ యోచన మాట్లాడుతూ సాహిత్యంతో పాటు సంగీతంలో కూడా రాణించడం కొంతమందికే సాధ్యమని ఆ ఘనత సాయికిరణ్ కు దక్కిందన్నారు. సాయికిరణ్ 26వ జన్మదినం పురస్కరించుకొని కవన తీగ పుస్తక ఆవిష్కరణతో పాటు గుమ్మడిల్ల ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రధానం,విద్యా,సాహిత్య సంగీత కళా రంగాలలోని గురువులకు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో దిగ్గోజు నరసింహ చారి, లగిశెట్టి ప్రభాకర్, సాంబరాజు యాదగిరి, కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, లక్ష్మీనారాయణ భాగవతార్, కోడం కుమారస్వామి, రెడ్డి రత్నాకర్ రెడ్డి, మాన్యపు భుజేందర్, కొక్కొండ జగదీశ్వరి,కొట్టే శ్రీలత, జగదీశ్వర చారి, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, టి. రామచంద్రం, అంకాల సోమయ్య, జోగు సుదర్శన్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ గుగ్గిళ్ళ నర్సయ్య, మసరం రాజేంద్రప్రసాద్, మ్యాజిక్ ఆనంద్ పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద భాగ్యలక్ష్మి టిఫిన్ సెంటర్ లో స్థానిక ప్రజలు, కార్యకర్తలతో టిఫిన్ చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



# రాముడి పేరు చెప్పుకొని ఓట్లు అడగడం కాదు

- రాముడి ఆలోచన విధానం జీవితంలో పాటించాలి
- బిజెపి నాయకులు కాంగ్రెస్ చరిత్ర తెల్సుకొని మాట్లాడాలి
- దైవ భక్తి మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలి
- నాలుగు దశాబ్దాలుగా ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నాం
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా జగిత్యాల లో వారి ప్రసంగం రెచ్చగొట్టే విధంగా, రెచ్చి పోయి ప్రసంగించడం అభివృద్ధి అనుకుంటున్నారని, సమాజంలోని నిరుపేద వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు చేపట్టి విజయ సంకల్ప యాత్ర చేపట్టాలనీ చుచించారు. దేశ భక్తులు. దేశ ద్రోహుల మధ్య జరుగుతుంది అంటు రెచ్చగొట్టే ప్రసంగం చేయడం కాదు. కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలి. పాకిస్థాన్ తో కాంగ్రెస్ యుద్ధం చేసినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న బిజెపి నాయకులు ఎక్కడ ఉన్నారు. పాకిస్థాన్ పై విజయ పతాకం ఎగుర వేసిన ఘనత కాంగ్రెస్ ది. చరిత్ర పుటలు తిరిగి వేస్తే వాస్తవాలు తెలుస్తాయి. దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణ లు అర్పించిన త్యాగమూర్తి ఇందిరా గాంధీ. అటల్ బిహారీ వాజపేయి ఇందిరా గాంధీని అపర కాళీమాత అని కొనియాడారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. రాముడి పేరు చెప్పడం కాదు రాముడి ఆలోచన కు అనుగుణంగా పాలన కొనసాగాలి. ప్రజా అభిప్రాయం గౌరవించడం లో రాముడు ఆదర్శప్రాయుడు.

### పిత్రు వాక్య పరిపాలకుడు రాముడు

### రాముడితో మోడీ కి పోలికనా!

విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనం తీసుకువచ్చి 15 లక్షలు నిరుపేదల ఖాతాలో వేస్తామన్నారు. వేశారా చెప్పాలన్నారు. మీ అధికార తాపత్రయం కోసం దేశాన్ని పెట్టుబడి దారులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధాని సరిహద్దుల్లో కనీస మద్దతు ధర అమలు చేయాలని ధర్నా చేస్తే స్పందించడం లేదు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రధానం కాదు అంటున్నారు. మీ అభ్యర్థి పట్ల మీకు ఎందుకు విశ్వాసం లేదు. నాలుగేళ్లు మరిచి ఎన్నికలు సమీ పిస్తున్నాయని మల్లాపూర్ చక్కర ఫ్యాక్టరీ ఇప్పుడు గుర్తు కు వచ్చిందా అని ప్రశ్నించారు. మూతబడిన ఫ్యాక్టరీలు పునః ప్రారంభించేందుకు ఎం చేశారు చెశారో చెప్పాలి. ఇన్ని రోజులు ఫ్యాక్టరీ ని సందర్శించాలని ఎందుకు ఆలోచన లేదు. ఇప్పుడు చక్కర ఫ్యాక్టరీ సందర్శన చేయడం ఏమిటి.. అని నిలదీశారు.

### "చక్కర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ అని మరిచిపోవద్దు"

చరణ్ సింగ్ రైతులను రుణ విముక్తులను చేయడానికి లక్ష మాఫీ చేశారని గుర్తు చేశారు. బిజెపికి మాత్రం రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. బిజెపి పదేళ్లలో బలహీన వర్గాలకు సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు ఏమిటో చెప్పాలి.

### జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచన ఎందుకు లేదు..

బలహీన వర్గాల ప్రతినిధిని అని చెప్పుకుంటున్న మోడీ రిజర్వేషన్ పెంచేందుకు కనీస ప్రయత్నం ఎందుకు చేయలేదు. రాజ్యాంగాన్ని సవరించి రిజర్వేషన్ ఎందుకు పెంచడం లేదు. కాంగ్రెస్ పార్టీ కుల గణనతో పాటు రిజర్వేషన్ పెంపు కోసం కృషి చేస్తామన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్ పెంచాల్సిన అవసరం లేదా అని నిలదీశారు.

### మాటల్లో బలహీన వర్గాల సంక్షేమం కాదు. చేతల్లో కావాలి.

చట్టంలోని లొసుగులు ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందిన సీట్లో ఇతర వర్గాల కొనసాగితే కిషన్ రెడ్డి ఎందుకు నోరు మెదపలేదని,బలహీన వర్గాల హక్కుల ను కాపాడేందుకు చట్టంలో మార్పులు చేసి, వారి హక్కుల కోసం కాంగ్రెస్ కృషి చేసిందన్నారు. రాజ్యాంగ బద్దంగా దళితులు, మహిళలు, బలహీన వర్గాల హక్కులు కాపాడేందుకు చట్టంలో మార్పులు చేసి, హక్కులు కాపాడినం. ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కార్యక్రమం చేపడితే మహిళలు అమ్ముడు బోయారు అంటారా.. ఇదేనా మహిళల పట్ల మీకున్న గౌరవం, ఇప్పటి వరకు 80 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఉపయోగించుకున్నారు. మహిళలను అవమానించేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మోడీ రు. 400 ఉన్న సిలిండర్ 1200 చేశారు. ఇందుకేనా మీ విజయ సంకల్ప యాత్ర, మహిళా సంక్షేమానికి కట్టుబడిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే. మహిళలకు సౌకర్యం కల్పించరు. కల్పిస్తే ఓర్వరు. ఇదేనా బిజెపి ఆలోచన విధానం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడ బిడ్డలకు సిలిండర్ రు.500 అందించబోతున్నం. వచ్చే నెల నుండి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాం. శ్రీరాముడి ఆలోచన విధానం అమలు చేసే వారికి మాత్రమే ఓట్లు అడిగే నైతిక హక్కు ఉంటది. బిజెపి లో అటల్ బిహారీ వాజపేయి, ఎల్ కె అద్వానీ. మురళి మనోహర్ జోషి వంటి వారు ఉన్నారు. ఓట్ల కోసం రాముడి పేరు చెప్తే దేవుడు సహించడు. ప్రజాస్వామ్యయుతంగా, కుల మతాలకు అతీతంగా పని చేయాలి. బిజెపి అవాకులు చవాకులు పేలితే రావణాసురుడికి పట్టిన గతే పడుతుంది..

### అరవింద్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకో

దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ ది. దేశంలో శాంతి నెలకొల్పాలని రాజీవ్ గాంధీ ఎల్.టీ.టీ.ఈ. ఉగ్రవాదులకు బలి అయ్యారు. రెచ్చగొట్టే ప్రసంగాలతో ప్రజలను మభ్య పెట్టడం కాదు. బిజెపి ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు ఎన్ని అమలు చేశారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం మీరు చేశారో చెప్పాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు బలోపేతం కోసం కాంగ్రెస్ కృషి చేస్తే, మోడీ పాలనలో ప్రభుత్వ రంగంలోని సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారు.. ఇదేనా దేశ అభివృద్ధి. అవినీతికి కళ్లెం వేసే విధంగా సమాచార హక్కు చట్టం తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ. సమాచార హక్కు చట్టానికి సవరణలు చేసి తూట్లు పొడిసింది మోడీ. నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఆహార భద్రత చట్టం తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ. రెచ్చిపోయె ప్రసంగాలు చేసే బిజెపి నాయకుల గత చరిత్ర ప్రజలు గమనిస్తారు. కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రతకు కట్టుబడి ఉన్నది.

### శ్రీరాముడి ఆలయం నిర్మించారు సంతోషం.

నాలుగు దశాబ్దాలుగా ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నాం. జగిత్యాలలో కోదండ రామాలయం, ఎల్లమ్మ ఆలయాలు దగ్గులమ్మ ఆలయం నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆలయాలు నిర్మించిన. హిందూ మతం పట్ల నాకున్న విశ్వాసం ఎవరికి లేదు. దైవ భక్తి మాటల్లో కాదు నేను ఆచరణలో చేసి చూపిస్తున్నా.

### రెండేళ్ల నుండి ఎమ్మెల్సీ కవిత కేసు సీరియల్ నడిచినట్టు నడుస్తుంది.

ఈడీ అధికారులు కవితకు నోటీస్ కు ఇస్తే విచారణ కు హాజరు కావడం లేదు. ఇది బిజెపి బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందానికి నిదర్శనం. ఇకనైనా బిజెపి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హితవు పలికారు.

# కలసి కదులుదాం మరోసారి మోడీని గెలిపిద్దాం



### ఎమ్మెల్యే పైడిపల్లి రాకేష్ రెడ్డి

జగిత్యాల ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):

కలిసి కదులుదాం మరోసారి మోదీని గెలిపిద్దాం అని ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కొమరం భీమ్ క్లస్టర్, జగిత్యాల , రాయికల్ పట్టణంలో స్థానిక అంగడి బజార్లో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి , జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి ......లిజగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి విజయ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథిగా హాజరైన అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ ఖాన్ కి, అయ్యోధ్య రామునికి మధ్య పోరాటం ఈ ఎంపీ ఎన్నికలు అన్నారు. ఫ్రీ బస్ ల పేరుతో పది రూపాయలకు ఆత్మగౌరవం అమ్ముకోకండి పిలుపునిచ్చారు. మూడు రోజులకొకసారి ముప్పై సూటికేసులు తీసుకెళ్లే రాష్ట్ర. పాలనాధినేత రేవంత్ అని తెలిపారు. కమలం పార్టీ మీ బిడ్డ కంటికి రెప్పలా కాపాడుకోండని పిలుపునిచ్చారు. ఉత్తర తెలంగాణ ను దోచుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ధర్మాన్ని నిలబెట్టండి - ఆది దేశాన్ని కాపడుతుందని ముచ్చటగా మూడోసారి మోదీ ప్రధాని కావడం కోసం ప్రపంచం ఎదిరి చూస్తుందని అని అన్నారు. ధర్మం వైపు ఎవ్వరూ లేరని కేవలం మోడీ ఒక్కరు మాత్రమే ధర్మం వెంట ఉన్నారని ధర్మమే మోడీని గెలిపిస్తుందన్నారు.



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అంబేద్కర్ సంఘ భవనాన్ని ప్రాంభించారు జడ్పీ చేర్మెన్ దావ వసంత, మాజీమంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. పాల్గొన్న మున్సిపల్ చేర్మెన్ మోర హనుమాండ్లు, ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీలు, నాయకులు, సంఘ సభ్యులు

## అనిల్ కుంబ్లే రికార్డును సమం చేసిన అశ్విన్!

స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రికార్డులు కొల్లగొడుతున్నాడు. మూడో టెస్ట్‌లో 500 వికెట్ల మార్క్ అందుకున్న యాష్.. నాలుగో టెస్ట్‌లో భారత గడ్డపై టెస్టుల్లో అత్యధిక వికెట్ల రికార్డును బ్రేక్ చేశాడు. అంతేకాదు భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే రికార్డును సమం చేశాడు. ఇంగ్లండ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన అనంతరం కుంబ్లే పేరిట ఉన్న అ?త్యధిక ఐదు వికెట్ల రికార్డును సమం చేశాడు. అనిల్ కుంబ్లే 132 టెస్ట్‌ల్లో 35 సార్లు ఐదు వికెట్స్ పడగొట్టాడు. ఆర్ అశ్విన్ కేవలం 99 టెస్ట్‌ల్లోనే ఈ ఘనతను సమం చేశాడు. టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక సార్లు ఐదు వికెట్స్ పడగొట్టిన రికార్డు స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ పేరిట ఉంది. ముత్తయ్య 133 టెస్ట్‌ల్లో 67 సార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. షేన్ వార్న్ (145 టెస్ట్‌ల్లో 37 సార్లు), రిచర్డ్ హ్యాడ్లీ (86 మ్యాచ్‌ల్లో 36 సార్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. యాష్ మరోసారి ఐదు వికెట్స్ పడగొడితే.. కుంబ్లే రికార్డు బ్రేక్ అవుతుంది. స్వదేశంలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు (352) తీసిన బౌలర్‌గా ఆర్ అశ్విన్ చరిత్రకెక్కిన విషయం తెలిసిందే.

## భాజపా లో చేరిన రామాలయ చైర్మన్ కాశెట్టి తిరుపతి



జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):

జగిత్యాల పట్టణ రామాలయ చైర్మన్ కాశెట్టి తిరుపతి ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వెంట ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి డా. బోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్ తదితరులున్నారు.

## మరణించిన కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన అంబాల రాజ్ కుమార్

ఎల్కతుర్తి ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామములో ఇటీవలే మరణించిన సుంకనపల్లి దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఇంద్ర నగర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ వారి ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కష్టకాలంలో ప్రతి ఒక్కరికి చేదోడు వాదోడుగా ఉంటానని ప్రజలకు సేవ చేయడానికే ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మరింత సేవ చేయడానికి తోడు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు సందేలా నరేష్ సందేలా సుదర్శన్, దాసారపు చిరంజీవి, మహమ్మద్ అజరుద్దీన్, కడారి సందీప్, సాత్తూరి నరేష్, సాత్తూరి సురేష్, బొంకురి ప్రవీణ్, కడారి సురేందర్, కడారి రంజిత్ కుమార్, మిట్టపల్లి దినేష్, సాత్తూరి కిరణ్, తాడూరి కుమారస్వామి, కడారి సురేష్, తాడూరి కిట్టు, నక్క రాజేందర్, గంజి పుష్ప, సాంబమూర్తి, సుంకనపల్లి పొచెంద్రం తదితరులు పాల్గొన్నారు,

## విజేతలకు బహుమతులు అందజేసిన జెడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ

రాయికల్ ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):



రాయికల్ పట్టణంలో భీమన్న జాతర సందర్భంగా భీమేశ్వర స్వామి వారిని దర్శించుకొని, రాయికల్ మండల క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలిబాల్ మరియు కబడ్డీ పోటీల్లో రన్నర్ అప్ మరియు మొదటి విజేతగా గెలుపొందిన ఇరుజట్లకు బహుమతులను అందజేసిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, జెడ్పీటీసీ అశ్విని, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహేందర్, మహేష్, టౌన్ యూత్ అధ్యక్షుడు రాంమూర్తి, క్లబ్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ ఫైనల్ లో ఆంధ్ర జట్టు ఓటమి

రంజీ ట్రోఫీ 2023-24లో భాగంగా మధ్యప్రదేశ్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఓటమిపాలైంది. చివరి వరకు పోరాడిన రికీ భుయ్ బృందం.. నాలుగు పరుగుల స్వల్ప తేడాతో పరాజయం చెందింది. 170 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్ర 165 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ ఓటమితో రంజీ ట్రోఫీ 2023-24లో ఆంధ్ర జట్టు ప్రయాణం ముగిసింది. శుక్రవారం మొదలైన మ్యాచ్‌లో టాస్ ఓడిన ఆంధ్ర జట్టు ముందుగా బౌలింగ్ చేసి.. తొలి ఇన్నింగ్స్‌లో మధ్యప్రదేశ్‌ను 234 పరుగులకు ఆలౌట్ చేసింది. యష్ దూబే (64) టాప్ స్కోరర్. ఆంధ్ర బౌలర్లు కేవీ శశికాంత్ నాలుగు, నితీశ్ రెడ్డి మూడు వికెట్స్ పడగొట్టారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర 172 పరుగులకే ఆలౌట్ అయింది. రికీ భుయ్ 32, కరణ్ షిండే 38 ఫర్వాలేదనిపించారు. స్టార్ ప్లేయర్ హనుమ విహారి (14) నిరాశపరిచాడు. ఎంపీ బౌలర్లలో అనుభవ్ అగర్వాల్, కుమార్ కార్తికేయ తలో మూడు వికెట్స్ పడగొట్టారు. 62 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన మధ్యప్రదేశ్ 107 ఆలౌట్ అయింది. హిమాన్షు మంత్రి (43) ఒక్కడే పోరాడాడు. నితీశ్ రెడ్డి 4 వికెట్స్ తీశాడు. 170 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్ర ఆదివారం మూడో రోజు ఆట ముగిసే సరికి 4 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసింది. అప్పటికి విజయం ఆంధ్ర వైపే ఉంది. ఈరోజు హనుమ విహారి (43), కరణ్ షిండే (5) త్వరగా అవుటయ్యారు. అశ్విన్ హెబ్బర్ (22) పోరాడినా.. మిగతా వాళ్ల నుంచి సహకారం కరువైంది. గిరినాథ్ రెడ్డి (15) పోరాడినా తృటిలో విజయం చేజారింది. ఈ విజయంతో మధ్యప్రదేశ్ సెమీ ఫైనల్లో అడుగుపెట్టింది.

## నాలుగో టెస్టులో భారత్ విజయం!

### సిరీస్ ను కైవసం చేసుకున్న భారత్

రాంచీ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో భారత్ విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్య ఛేదనను 104.5 ఓవర్లలో ఐదు వికెట్స్ కోల్పోయి ఛేదించింది. కష్టాల్లో పడిన భారత జట్టును యువ ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్ (52), ధ్రువ్ జురెల్ (39) చివరి వరకూ క్రీజ్‌లో ఉండి విజయతీరాలకు చేర్చారు. ఈ విజయంతో భారత్ ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌ను మరో మ్యాచ్ ఉండగానే 3-1తో కైవసం చేసుకుంది. చివరి టెస్ట్ ధర్మశాలలో మార్చి 7 నుంచి ఆరంభం కానుంది. ఓవర్ నైట్ స్కోర్ 40/0తో నాలుగో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ జట్టు అనూహ్యంగా తడబడింది. అందరూ ఊహించినట్లే నాలుగో రోజు బంతి టర్న్ కావడంతో.. షోయబ్ బషీర్, టామ్ హార్ట్‌లీలు చెలరేగారు. ఈ ఇద్దరి ధాటికి భారత్ 16 పరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయింది. 84 పరుగుల వద్ద యశస్వీ జైస్వాల్ (37) ఔట్ కాగా.. హాఫ్ సెంచరీ చేసిన రోహిత్ శర్మ (55) హార్ట్‌లీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రజత్ పాటిదార్ (0) డకౌట్ కావడంతో 100 పరుగులకే మూడు కీలక వికెట్స్ కోల్పోయింది.

prajamantalau daily pages (27-02-24)_times of varha main (13-2).qxd 2/27/2024 12:04 AM Page 6



# సైన్స్ ఫిక్షన్ మూవీగా ప్రభాస్ కల్కి

సలార్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా టైటిల్‌పై ఇంట్రెస్టింగ్ న్యూస్ పంచుకున్నాడు దర్శకుడు నాగ్ అశ్విన్. ఈ సినిమాకు 'కల్కి 2898 ఏడీ' అని పెట్టినప్పటినుంచి ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ టైటిల్ 'కల్కి 2898 ఏడీ' అని పెట్టడానికి గల కారణాన్ని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తవుతుంది. గతంతో మొదలై ఫ్యూచర్‌తో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టాం. ఈ సినిమాలో మొత్తం 6000 ఏండ్ల మధ్య జరిగే కథను చూపించబోతున్నాం. దానికి తగ్గట్లు ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. అంటూ నాగ్ అశ్విన్ వెల్లడించాడు. ఈ సినిమా మే 9న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. అత్యంత భారీ బ్జడెట్‌తో వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపిక పదుకొణెళి, దిశా పటానీ, పశుపతి లాంటి సూపర్‌స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



# యానిమల్ విజయాన్ని ఎంజాయ్ చేయలేకపోయా



'యానిమల్' సినిమా నటిగా కూడా రష్మికను మరో మెట్టుపైన నిల బెట్టింది. ఆ సినిమా సాధించిన విజయం కూడా సామాన్యమైన విజయం కాదు. దాదాపుగా వెయ్యికోట్ల రూపాయలు గ్రాస్ వసూళ్లను రాబట్టింది. బాలీవుడ్‌లో విజయాలను అందుకోవడం చాలామంది హీరోయిన్ల కల. మరి ఆ కల నిజమైనా.. ఆ ఆనందాన్ని ఆస్వాదించలేకపోవడంపై రష్మిక ఇటీవల సోషల్ మీడియాలో మాట్లాడింది. ' మా 'యానిమల్' పై ప్రశంసలు కురిశాయి. డబ్బులు కూడా అంతకంటే బాగా కురి శాయి. అయితే.. ఆ విజయాన్ని ఎంజాయ్ చేయలేక పోయాను. కనీసం ప్రమోషన్స్‌లో కూడా ఎక్కువగా పాల్గొనలేకపోయాను. దానికి కారణం ఒప్పుకున్న ప్రాజెక్ట్‌లే. నేను చేస్తున్న సినిమాలన్నీ ప్రతిష్టాత్మకమైనవే. ఆ సినిమాల షూటింగులకోసం రాత్రింబవళ్లూ ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి. అందుకే 'యానిమల్' టీమ్‌తోపాటు అభిమానుల్ని కూడా మిస్ అయ్యాను. ఆ లోటును నా రాబోయే సినిమాలు భర్తీ చేస్తాయని భావిస్తున్నాను. అభిమానుల ప్రేమ ఇచ్చేంత సంతోషం నాకు ఏదీ ఇవ్వదు' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా..

# మారిషస్‌లో ఎంజాయ్ చేస్తున్న అనుపమ

టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని మలయాళ కుట్టి అనుపమ పరమేశ్వరన్.తన కర్లీ హెయిర్‌తో, చబ్బీ లుక్స్‌తో టాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులు, ఫాలోవర్లను సంపాదించుకుంది. కార్తికేయ 2తో బ్లాక్ బస్టర్ హిట్టు ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ఇటీవలే ఈగల్ సినిమాలో నటించి మెప్పించింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ సినిమాలు చేస్తుంది. ఇక త్వరలో టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ భామ.. షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి వెకేషన్‌కు చెక్కేసింది. తాజాగా మారిషస్ టూర్‌కు వెళ్లిన వీడియోను అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మారిషస్ అడవుల్లో రోప్ డైవింగ్, సైకిల్ తొక్కడం, కార్ రేస్, బోటింగ్, బీచ్‌లు సెలయేళ్ల వద్ద ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ సాహసాలు చేసింది. అంతేకాకుండా అడవిలో ఉన్న జంతువులను పలకరిస్తూ.. ప్రకృతిని ఆస్వాదించింది. తాజాగా ఈ అడ్వెంచర్‌నంతా వీడియో రూపంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్



## సోనీ ఝలక్ దిఖలా జాలో శ్రీరామచంద్ర



ఇండియన్ ఐడల్(2010) విన్నర్ శ్రీరామ చంద్ర గురించి తెలియని వారు లేరు. సంగీతమే శ్వాసగా కెరీర్ ప్రారంభించిన ఆయన ఎనిమిదేళ్ల వయసు నుంచే పాడటం ప్రారంభించారు. ఎన్నో సంగీత పోటీల్లో పాల్గొని ట్రోఫీలు అందుకున్నారు. తెలుగులో విజయవంతమైన చిత్రాలకు పాటలు పాడిన ఆయన 2010లో ఇండియన ఐడల్ కాంపిటీషన్లో పాల్గొని విజేతగా గెలిచి తెలుగు వారి సత్తా చాటారు. తదుపరి ఆయన ఎన్నో చిత్రాల్లో పాటలు పాడి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతే కాదు సినిమాల్లో హీరోగా నటించారు. పలు చిత్రాలు కీలక పాత్రలు పోషించారు. 2 ఏళ్ల తర్వాత ఆయన మరోసారి సోనీ టీవీలో సందడి చేయనున్నారు. సోనీ టీవీలో జరుగుతున్న సెలబ్రిటీ డాన్స్ షో 'ఝలక్ దిఖలా జా'లో శ్రీరామ చంద్ర పార్టిసిపేట్ చేస్తున్నారు. పోటీలో సెమీ ఫైనల్స్‌కి చేరుకున్నారు. ట్రోఫీ గెలవడానికి తెలుగువారంతా తమ ఓటుతో సపోర్ట్ చేయాలని సంగీత కళాకారులు పిలుపునిచ్చారు.

## 22న వస్తోన్న రోటి కపడా రొమాన్స్

టాలీవుడ్ యువ నటులు హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్ నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోటి కపడా రొమాన్స్' . ఈ సినిమాకు విక్రమ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ పెయిన్ ఆఫ్ 'రోటి కపడా రొమాన్స్' పేరిట ఫిబ్రవరి 27న స్పెషల్ వీడియో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, వంటి యూత్ ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన లక్కీ మీడియా సంస్థ అధినేత బెక్కెం వేణుగోపాల్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. సృజన్ కుమార్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు.




## 1న విడుదల కాబోతున్న మా ఊరి రాజారెడ్డి



నిహాన్, వైష్ణవి కాంబ్లే జంటగా రవి బాసర దర్శకత్వంలో ఆర్ ఎస్ మూవీ మేకర్స్ పై రజిత రవీందర్ , ఎర్ర, సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మిస్తున్న చిత్రం మా ఊరి రాజారెడ్డి. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మార్చ్ 1న గ్రాండ్ గా ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ.. మా ఊరి రాజారెడ్డి అనే సినిమా స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిని గుర్తుకు చేసేలా ఉంటుంది. ఆయన అంచలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడైన ముఖ్యమంత్రిగా ఎదిగిన కథను మన ముందుకు తీసుకొస్తున్నారు. ఆయన మంచితనానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించిన వాళ్లు, సాంకేతిక నిపుణులంతా నిర్మల్ ప్రాంతం వాళ్ళవడం నిజంగా ఆనందదాయకం అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఒక ముఖ్య ప్రాంతంగా మారి ఇక్కడ నుంచి మన తెలుగు సినిమాలు ప్రపంచ స్థాయికి ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేడు తెలంగాణలో నిర్మల్, అదిలాబాద్, వరంగల్ లాంటి ప్రదేశాల్లో చాలా అద్భుతమైన లొకేషన్స్, వాటర్ ఫాల్స్, అటవీ ప్రాంతాలు ఉన్నాయన్నారు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత వెంకటరమణ మాట్లాడుతూ.. మా ఊరి రాజారెడ్డి సినిమాని నిర్మల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో చిత్రీకరించామని, ఖచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని, ప్రేక్షకుల ఆశీస్సులు మాపై ఉండాలన్నారు.హీరో నిహాన్ మాట్లాడుతూ.. నేను సినిమాలో నటించడానికి మా అమ్మ నన్ను ప్రోత్సహించిందని,. ఈ సినిమాకి నన్ను సెలెక్ట్ చేసుకున్నందుకు మా డైరెక్టర్, ప్రొడ్యూసర్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. చాలా కష్టపడి సినిమాని చేశామని, ప్రేక్షకులు చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ వైష్ణవి మాట్లాడుతూ.. ఇది నాకు మొదటి సినిమా అని.. మా పేరెంట్స్ ని నెమ్మదిగా ఒప్పించి ఇండస్ట్రీలోకి వచ్చానని.. నన్ను ఈ క్యారెక్టర్ కి సెలెక్ట్ చేసుకున్నందుకు కృతజ్ఞతలని, కచ్చితంగా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని.. మీ అందరి ఆశీస్సులు మాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. కో డైరెక్టర్ రవీంద్ర సిద్దార్థ మాట్లాడుతూ.. నేను పూరి జగన్నాథ్ గారికి వీరాభిమానినని.. మా డైరెక్టర్ ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ చేసి మధ్యలో వదిలేస్తే. సెకండ్ షెడ్యూల్ నేను పూర్తి చేశానన్నారు. హైదరాబాదులో ఉండే వాళ్ళకే కాకుండా టాలెంట్ అన్నిచోట్ల ఉంటుందని.. మేం నిర్మల్ నుంచి వచ్చామన్నారు. మాలాంటి దర్శకులని ప్రోత్సహించాలని కోరుకుంటున్నా అన్నారు. మీ అందరి సపోర్ట్ ఎప్పుడు మాపై ఉండాలని ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

## దయచేసి నాపేరు వాడుకోకండి

### రాజకయీా నేతలకు మోహన్‌బాబు సూచన



నటుడు మోహన్‌బాబు ఎప్పుడూ ముక్కుసూటిగా ఉంటారు. నిర్మొమమాటంగా మాట్లాడుతారు. ఏ రాజకీయ పార్టీ వారైనా తన పేరును స్వప్రయోజనాల కోసం వాడుకోవద్దని సీనియర్ నటుడు ఎం.మోహన్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో తన పేరును రాజకీయంగా కొందరు వినియోగించుకుంటున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మోహన్ బాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. 'మనం అనేక రకాల భావాలున్న వ్యక్తుల ప్రపంచంలో జీవిస్తున్నాము. ఎవరి అభిప్రాయాలు వారివి. అది వారి వారి వ్యక్తిగతం. చేతనైతే నలుగురికి సాయపడటంలోనే మనం దృష్టి పెట్టాలిగానీ సంబంధం లేని వారిని రాజకీయ పార్టీలలోకి వారి వారి అనుబంధం సంస్థల్లోకి తీసుకురావడం బాధాకరం. నాకు అండదండగా ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తూ శాంతి సౌభ్రాతృత్వాన్ని వ్యాపింపజేయడంలో అందరూ బద్ధులై ఉందామని కోరుకుంటున్నాను. నా విజ్ఞప్తిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరిస్తున్నాను' అని మోహన్ బాబు లేఖలో పేర్కొన్నారు.

## సీనియర్లు వచ్చినా జట్టుకూర్పుకు ఢోకాలేదు

### విజయం తరవాత కెప్టెన్ రోహిత్ శర్మ



**రాంచీ,ఫిబ్రవరి26:** యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడు మీద ఉన్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుస విజయాలు సాధించింది. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ వంటి యంగ్ ప్లేయర్స్ అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్ట్ విజయం అనంతరం రోహిత్ శర్మ జట్టు కూర్పు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పు విషయంలో ఒత్తిడికి గురి కాబోమని రోహిత్ వ్యాఖ్యానించాడు. 'కఠినమైన టెస్ట్ సిరీస్‌లో మా ప్రదర్శన పట్ల సంతృప్తిగా ఉన్నాం. మా కుర్రాళ్లు సత్తా చాటారు. ఇంగ్లండ్ నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషం కలిగించింది. మేం ఎలా అడాలని అనుకున్నామో అలాగే ఆడాం. కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించాం. నేను, కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిందొకటే.. వాళ్లకు స్వేచ్ఛను ఇచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురి కాకుండా చూసుకోవడమే మా బాధ్యత అనుకున్నామ'ని రోహిత్ వ్యాఖ్యానించాడు. 'ధ్రువ్ జురెల్ ఈ మ్యాచ్‌ను మా వైపు తిప్పాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. యశస్వి అంచనాలకు మించి రాణిస్తున్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లి సహా ఇతర సీనియర్లు తిరిగి వచ్చినా మాకేం ఇబ్బంది లేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాం. చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సాహంతో బరిలోకి దిగుతాం' అని రోహిత్ పేర్కొన్నాడు.

## భవిష్యత్‌లో ఆంధ్రాకు ఆడబోను: హనుమ



**అమరావతి,ఫిబ్రవరి26:** భవిష్యత్‌లో ఆంధ్ర క్రికెట్ జట్టుకు ఆడబోనని హనుమ విహారి వెల్లడించాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నేత జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాలో విహారి పోస్టు చేశారు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. 'రాజకీయ నేత కుమారుడి కోసం నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారు. రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. అతను నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యల కోసం ఏసీఏపై ఒత్తిడి చేశాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారు. వ్యక్తిగతంగా నేను ఎవరినీ ఏమీ అనలేదు' అని పేర్కొన్నారు.

## ప్రత్యర్థి ఒత్తిడికి తలొగ్గొద్దు: రవిశాస్త్రి



**రాంచీ,ఫిబ్రవరి26:** నాలుగో టెస్టులో భారత్ లక్ష్య ఛేదన సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ – ఇంగ్లాండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ పరస్పరం ఏవో మాటలు అనుకున్నారు. తన బౌలింగ్‌లో హిట్‌మ్యాన్ భారీ సిక్స్ కొట్టాడు. తర్వాత బంతికి సింగిల్ కోసం ప్రయత్నించి రనౌట్ ప్రమాదం నుంచి రోహిత్ బయటపడ్డాడు. అప్పుడే అండర్సన్ తన నోటికి పని చెప్పడం లైవ్‌లో కనిపించింది. అనూహ్య పరిణామంతో రోహిత్ కాస్త షాక్‌కు గురయ్యాడు. అయితే, ఒక్క క్షణమే అలా జరిగిపోయింది. ఆ ఘటనపై భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి మాట్లాడుతూ.. 'రోహిత్ తన ఎండ్ వైపు వెళ్లిన తర్వాత అండర్సన్ కొన్ని వ్యాఖ్యలు చేశాడు. అనూహ్య పరిణామంతో రోహిత్ మాత్రం ఇబ్బందికరంగా నవ్వుతూనే స్పందించాడు. అయితే, ఈ ఘటన చూసేందుకు బాగోలేదు. ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచి ప్రయోజనం పొందేందుకు కొందరు ఇలా చేస్తుంటారు' అని వ్యాఖ్యానించాడు.

# రాంచీ టెస్ట్‌లో భారత్ అద్భుత విజయం






### ఐదు టెస్టుల సిరీస్ కైవసం

**రాంచీ,ఫిబ్రవరి26:** రాంచీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. బ్యాటింగ్‌కు కఠిన సవాళ్లు ఎదురైన పరిస్థితుల్లో కుర్రాళ్లు ఓర్పు ప్రదర్శించారు. పర్యటక జట్టు నిర్దేశిరచిన 192 పరుగుల లక్ష్య ఛేదనలో టీమ్‌ఇండియా ఐదు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది. విరాట్ కోహ్లి, పుజారా, రహానె జట్టుకు దూరమయ్యారు.. కేఎల్ రాహుల్ రెండో టెస్టు నుంచి లేడు. శ్రేయస్ అయ్యర్ ఫామ్ కోల్పోయాడు. గాయం కారణంగా వైదొలిగాడు. జట్టులో ఎక్కువ మంది కుర్రాళ్లే. కానీ, ఇంగ్లాండ్ బజ్‌బాల్‌కు ఎదురొడ్డి ఎలా ఆడతారనే సందేహాలను వారు పటాపంచలు చేసేశారు. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే.. సగర్వంగా ఐదు టెస్టుల సిరీస్‌ను సొంతం చేసుకున్నారు. సిరీస్‌లో నామమాత్రపు మ్యాచ్ అయిన చివరి టెస్టు ధర్మశాలలో జరగనుంది. కెప్టెన్ రోహిత్ శర్మ (55), శుభ్‌మన్ గిల్ (52?) హాఫ్ సెంచరీలు సాధించగా.. యశస్వి జైస్వాల్ (37), ధ్రువ్ జురెల్ (39?) విలువైన పరుగులు చేశారు. రజత్ పటీదార్ , సర్ఫరాజ్ ఖాన్ డకౌట్లుగా పెవిలియన్‌కు చేరారు. రవీంద్ర జడేజా (4) ఎక్కువ పరుగులు చేయలేకపోయాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 3.. టామ్ హార్ట్‌లీ, జోరూట్ చెరో వికెట్ తీశారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కీలక పరుగులు చేసిన ధ్రువ్ జురెల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఓవర్ నైట్ 40/0 స్కోరుతో నాలుగో రోజులో లక్ష్యఛేదనను ప్రారంభించిన భారత్ కాసేపు బాగానే ఆడింది. అయితే, యశస్వి జైస్వాల్ ఇచ్చిన క్యాచ్‌ను అండర్సన్ ముందుకు దూకి అందుకొన్నాడు. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగులు జోడించినట్లైంది. మరోవైపు రోహిత్ శర్మ నిదానంగా ఆడుతూ స్కోరు బోర్డును నడిపించాడు. అయితే, హిట్‌మ్యాన్ కూడా హాఫ్ సెంచరీ చేసిన కాసేపటికే ఔటయ్యాడు. భోజన విరామ సమయానికి 118/3 స్కోరుతో వెళ్లిన భారత్‌కు బ్రేక్ తర్వాత వచ్చీరాగానే.. భారీ ఎదురు దెబ్బ తగిలింది. షోయబ్ బషీర్ ఒకే ఓవర్‌లో రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్‌ను ఔట్ చేశాడు. దీంతో ఒక్కసారిగా 120/5 స్కోరుతో నిలిచింది. ఈ సమయంలో మరొక వికెట్ పడి ఉంటే భారత్ పరిస్థితి భిన్నంగా ఉండేది. ఇంగ్లాండ్ స్పిన్నర్లు కట్టుదిట్టంగా బంతులేసినా.. ధ్రువ్–శుభ్‌మన్ గిల్ పట్టుదల ప్రదర్శించారు. ఆరో వికెట్‌కు హాఫ్ సెంచరీ (72 పరుగులు) భాగస్వామ్యం నిర్మించి జట్టును విజయతీరాలకు చేర్చారు.

# యువ ఆటగాళ్లు తిప్పేశారు

### పాయింట్ల పట్టికలో మరింత ముందుకు




**రాంచీ,ఫిబ్రవరి26:** నాలుగో టెస్టులో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసిన భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023–25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌కు సమీపంగా వచ్చింది. భారత్ స్థానంలో ఎలాంటి మార్పు లేనప్పటికీ.. విజయాల శాతంలో మాత్రం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం భారత్ రెండో స్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకు ముందు టీమ్‌ఇండియా విజయాల శాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75 శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా (55), బంగ్లాదేశ్ (50), పాకిస్థాన్ (36.66) తొలి ఐదింట్లో నిలిచాయి. భారత్ చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లాండ్ స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44 శాతంతో 8వ స్థానానికి పడిపోయింది. భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం ఇది 30వ సారి. మొత్తం 33 మ్యాచుల్లో మూడింటిని డ్రా చేసుకుంది. ఒక్క మ్యాచ్‌నూ కోల్పోకపోవడం విశేషం. గత పదేళ్లలో స్వదేశం వేదికగా భారత్ 150 టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో దిల్లీలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0–1 తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతం చేసుకోవడం ఏడోసారి. ఇందులో ఇంగ్లాండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్ స్టోక్స్ – బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లాండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు అశ్విన్ 17 వికెట్లు పడగొట్టాడు. నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన భారత బౌలర్‌గా అశ్విన్ (99 మ్యాచుల్లో 35) నిలిచాడు. కుంబ్లే కూడా వికెట్లు తీసినప్పటికీ 132 టెస్టులు పట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అశ్విన్ (354) అనిల్ కుంబ్లేను (350) అధిగమించాడు.

# యంగ్ టీమ్ అద్భుతం చేసింది




## టీమిండియా విజయంపై కోహ్లి

**రాంచీ,ఫిబ్రవరి26:** ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ 3–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మరో మ్యాచ్ మిగిలిఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. రాంచీ మైదానం వేదికగా జరిగిన నాలుగో టెస్టులో ఐదు వికెట్ల తేడాతో పర్యటక జట్టుపై టీమ్‌ఇండియా విజయం సాధించింది. 192 పరుగులను ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ బౌలర్లు ఇబ్బందిపెట్టినా భారత బ్యాటర్లు నిలకడగా ఆడి గెలిపించారు. ఈసందర్భంగా టీమ్‌ఇండియా సిరీస్ విజయంపై విరాట్ కోహ్లి స్పందించాడు. 'మన యంగ్ టీమ్ అద్భుతం చేసింది. సిరీస్‌ను కైవసం చేసుకుంది. పట్టుదల, సంకల్పం, కఠిన పరిస్థితులను ఎదుర్కొనే దృఢత్వాన్ని కుర్రాళ్లు ప్రదర్శించారు' అని కోహ్లి పోస్టు పెట్టాడు. నాలుగో టెస్టులో టీమ్‌ఇండియా విజయం సాధించడానికి ధ్రువ్ జురెల్ ఆడిన ఇన్నింగ్స్‌లూ కారణమే. తొలి ఇన్నింగ్స్‌లో 90, రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 39 పరుగులు చేశాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈసందర్భంగా ఇటీవల తనను ధోనీతో పోలుస్తూ క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ చేసిన వ్యాఖ్యలపై ధ్రువ్ స్పందించాడు. 'క్రికెట్ స్టార్ గవాస్కర్ నన్ను అలా ప్రశంసించడం ఆనందంగానే ఉంది. అయితే మ్యాచ్ సమయంలో నాకు ఇలా ఆడు.. అలా ఆడు అని ఎవరూ ప్రత్యేకంగా సూచించలేదు. సహజసిద్ధమైన ఆటతీరును ప్రదర్శించా. బంతిని నిశితంగా గమనించి ఎదుర్కొన్నా. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ మిస్ కావడంపై నాకేమీ బాధ లేదు. ఇదే నా మొదటి సిరీస్. నా చేతుల మీదుగా ట్రోఫీని ఎత్తుకొనేందుకు తహతహలాడుతున్నా. టెస్టుల్లో భారత్ తరఫున ఆడాలనేది చిన్నప్పటినుంచి కల. ఇప్పుడు నెరవేరడం సంతోషంగా అనిపిస్తోంది' అని ధ్రువ్ తెలిపాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com